నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
బుధవారం | మార్చి 26, 2025 | www.navatelangana.com

గ్రామాలభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ -పెద్దవూర

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రంగప్ప కాలానిలో ఏస్ఆర్జీ ఎస్ నిధులతో రోడ్లు పనులను ప్రారంభిచి మాట్లాడారు. గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా పని చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు పబ్బు యాదగిరి గౌడ్, హాలియా మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఊరే వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిట్టపల్లి కిరణ్ కుమార్, సోమ అశోక్,హైమద్ అలీ,నడ్డి శీను, కోమల శ్రీరాములు,కోమల ఆంజనేయులు, కోమల రవి,ఈద నాగయ్య,జోగు సాయి పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరంను ప్రారంభించిన కర్నాటి లింగారెడ్డి

మండలంలోని పులిచర్ల గ్రామం లో మంగళవారం జెడ్పీమాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మెన్ కలసాని చంద్రశేఖర్, హాలియా ఎఎంసి సిబ్బంది, డైరెక్టర్లు లక్ష్మయ్య గౌస్ రఘుపతి రెడ్డి, కోట నాగిరెడ్డి పగడాల నాగరాజు పాల్గొన్నారు.

తారమ్మ మృతికి సంతాపం

నవ తెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యులు సకినాల తారమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం ఆమె మృతదేహాన్ని మునిసిపల్ చైర్‌పర్సన్ చౌగొని రజిత శ్రీనివాస్ గౌడ్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు లింగాల వెంకన్న, కౌన్సిలర్ గడ్డం లక్ష్మీనరసింహస్వామి, గాజుల సుకన్య శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ లు మంగినపల్లి రాజు ఉన్నారు.

సమీకృత మార్కెట్ పూర్తయ్యేదెప్పుడో..?

- 'రూ.2 కోట్లు మంజూరైనా ముందుకు సాగని పనులు
- ట్రాఫిక్ తో సతమతమవుతున్న ప్రజలు

నవతెలంగాణ -చండూరు

మునిసిపాలిటీలో సమీకృత మార్కెట్ నిర్మాణానికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.2 కోట్లు నిధులు వెచ్చించింది. పట్టణంలో ప్రతీ శుక్ర వారం నిర్వహించే వార సంత కారణంగా ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారుతుంది. ఈ సంతకు మునుగోడు, నాంపల్లి, మర్రిగూడ, కనగల్, గుర్రంపోడ్, సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్, గట్టుప్పల మండలకు చెందిన వ్యాపారులు క్రయ, విక్రయాల కోసం వస్తుంటారు. సంతకు వచ్చేవారికి కనీస సదుపాయాలు లేకపోవడంతో కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు పక్కనే మాంసం, కూరగాయలు, ఇతర విక్రయా లు జరుగుతుండటంతో వ్యర్థాలతో రోడ్డు అపరిశు భ్రంగా మారుతోంది. ఈ సమస్యను అధిగమించేందుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యా లయ ఆవరణలో 2023 జనవరి 6న సమీకృత మార్కెట్ భవన నిర్మాణానికి, అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ శంకుస్థావన చేశారు. పనులు ప్రారంభించి రెండేళ్లు పూర్తి కావస్తున్నా నేటికీ పూర్తి కాకపోవడంతో చిరు వ్యాపారులు, మాంసం దుకాణదా యలు రోడ్డు వెంట విక్రయాలు సాగిస్తుండటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో పాటు, ఆహారపదార్థాలుమాంసం కలుషితమవుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమీకృత మార్కెట్ భవనం నిర్మాణం పూర్తి చేయడానికి పాలకవర్గం చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

అన్నీ ఒకేచోట...

సమీకృత మార్కెట్ లో మాంసం, కూరగాయ లు, పూలు, పండ్లు ఇలా అన్నీ ఒకేచోట విక్రయి స్తారు.ఇందుకోసం 50 షెడ్లు నిర్మిస్తారు. వీధి దీ పాలు, సీసీ రోడ్లు మంచి నీరు ఇతర మౌలిక



సదు పాయాలు ఉంటాయి. ఎండ, వాన కురిసినా ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తారు. విద్యుత్ వెలుగులతో రాత్రిపూట కూడా మార్కె ట్ సదుపాయం కూడా ఉంటుంది.

తీరనున్న సంత సమస్యలు

ప్రతి శుక్రవారం చండూరు చౌరస్తాలో వార సంత ఉంటుంది. మున్సిపాలిటీ కార్యాలయం వెనక, రోడ్డు వెంట సంత సాగుతుండటంతో ప్రజలు అంతా ఒక చోట గుమిగూడుతుంటారు. వాహనాలు సైతం అక్కడే నిలిపి క్రయ విక్రయాలు చేస్తుండడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుంది. సాయంత్రం సమయంలో ఆటోలు, బస్సులు, పాఠశాలల బస్సులు రోడ్డుపైకి రావడంతో ప్రజలు రోడ్డు దాటే పరిస్థితి ఉండదు. అదే సమీకృత మార్కెట్ భవనం పూర్తయితే ఈ సమస్య ఉండదు.

పనులు పూర్తి చేయాలి

మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, చండూరు



నాటి ప్రభుత్వం ప్రారంభించిన సమీకృత మార్కెట్ భవన నిర్మాణం పనులు పూర్తి చేసి వ్యాపారస్తులకు, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. ఆ దిశగా అధికారులు చొరవ చూపాలి.

నిధులు మంజూరైతే పనులు పూర్తి

-నాగదుర్గాప్రసాద్, ఏఈ, పబ్లిక్ హెల్త్

ఇప్పటి వరకు భవన నిర్మాణానికి మంజూరైన నిధులు రూ. 2 కోట్లు వరకు మాత్రమే గుత్తేదారుడు పనులు పూర్తి చేశాడు. మిగతా రూ.4 కోట్లా 25 లక్షలు నిధులు విడుదల కావాల్సి ఉంది. ప్రస్తుతం వర్కును నిలిపివేశాం. ప్రభుత్వం నుంచి అదనంగా మరిన్ని నిధులు మంజూరు చేస్తే పూర్తవుతుంది.

రేషన్ బియ్యం అక్రమ రవాణా నిందితుల అరెస్టు

నవతెలంగాణ- నాగర్జున సాగర్



రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న నిందితులను అరెస్టు చేసినట్టుఎస్సై సంపత్ గౌడ్ తెలిపారు. మంగళవారం స్థానికంగా విలేకర్లకు వివరాలు వెల్లడించారు. ఆంధ్ర రాష్ట్రం రెంటచింతలకు చెందిన నారాయణ, ఓంకార్ రెడ్డి, దమ్మ మధు బొలెరో వాహనంలో తిరుమలగిరి సాగర్ మండల పరిధిలోని నెల్లికలు ప్రాంతం నుండి ఎనిమిది క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఆంధ్రకు తీసుకు వెళ్తున్నారు.నాగార్జునసాగర్ బోర్డర్ పోలీస్ చెక్‌పోస్ట్ వద్ద పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. ంషన్ బియ్యాన్ని సరఫరా చేస్తున్న నెల్లికలు, చెల కుర్తికి చెందిన శ్రీధర్ రెడ్డి, సైదిరెడ్డిలను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లుగా తెలిపారు.

ఎంజీయూ మహిళా సాఫ్ట్ బాల్ జట్టు ఎంపిక

నవ తెలంగాణ-నార్కట్ పల్లి

సింహపురి విశ్వవిద్యాలయం నెల్లూరు వేదికగా జరగనున్న జాతీయ సాఫ్ట్ బాల్ పోటీల్లో ఎంజీయూకు ప్రాతినిధ్యం వహించబోయే మహిళల జట్టును మంగళవారం ఎంపిక చేశారు. ఎంజీయూ పరిధిలోని వివిధ డిగ్రీ కళాశాల విద్యార్థినులు అక్షయ, రవళి, రేష్మ,, శ్రావణి తదితరులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా హరీష్ కుమార్ ఆచార్య సోమలింగం దా మురళి దా శ్రీనివాసరెడ్డి శ్యాంసుందర్, నాగిరెడ్డి, పృథ్వీరాజ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

6 గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేయాలి





- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజా సమస్యలను పరిష్కరించి6 గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి కోరారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కారం కోసం మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ, మిర్యాలగూడ ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తదనంతరం తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుండి నియోజకవర్గంలో ఒక్క ఇల్లు కూడా పంపిణీ చేయడం జరగలేదని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయకుండా తక్షణమే అర్హులైన పేదల అందరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని మిర్యాలగూడ పట్టణంలో,, ఆలగడప, కొత్తగూడెం, లావుడి తండా లలో నిర్మించినటువంటి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అందించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇళ్ల జాగాలు లేని వాని పేదవాళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి ప్రభుత్వ ఇల్లు జాగాలను కొనుగోలు చేసి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని వారు ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు వేరే పల్లి వెంకటేశ్వర్లు , మండల కార్యదర్శి రవి నాయక్ ,వన్ టౌన్ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి, ,జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, ,నాయకులు, గాదే పద్మమ్మ, తిరుపతి రామూర్తి, సత్యనారాయణ రావు,పిల్లుట్ల సైదులు,కోడిరెక్క మల్లయ్య,కందుకూరు రమేష్ బాబు, కన్నెగంటి రామకృష్ణ, వాడపల్లి రమేష్, మాధవరెడ్డి, నగేష్,ఆశీర్వాదం, అరుణ,వస్కులా సూర్యం,అప్పారావు, కొనరెడ్డి వెంకటరెడ్డి, జ్యోతి, కరీం,తదితరులు పాల్గొన్నారు.



పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

చిట్యాల: అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కృష్ణానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిలాయిపల్లి , ధర్మారెడ్డి పల్లి వంటి చిన్న నీటి కాలువలతోపాటు ఉదయ సముద్రం, ఎస్ఎల్‌బీసీ వంటి సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తే జిల్లాలో కరువు తీవ్రత ఇంతగా ఉండేది కాదన్నారు.వరి పంట పొలాలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి రూ.30వేల నష్టపరిహారమిచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అవిశెట్టి శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,జిట్ట సరోజ, మండల నాయకులు అరూరి శ్రీను,పామనుగుళ్ళ అచ్చాలు,బొబ్బిలి సుధాకర్ రెడ్డి, కల్లూరి కుమారస్వామి,నకిరేకంటి రాములు, గుడిసె లక్ష్మి నారాయణ,లడే రాములు,మాదరగోని వెంకన్న,నెలికంటి నర్సింహా,ఐతరాజు యాదయ్య, కోనేటి రాములు, మాజీ సర్పంచ్ లు ఉయ్యాల సత్తయ్య,వడ్డెపల్లి ఎల్లయ్య ప్రజా సంఘాల నాయకులు రుద్రారపు పార్వతమ్మ,పాలమాకుల అర్జున్,జిట్ట స్వామి,రూపని ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం(ఆధ్వర్యంలో దామరచర్ల తహసిల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ వారం రోజుల నుండి పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరుబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో ఇంటింటికి సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. పలు ప్రజా సమస్యలు సర్వే ద్వారా సిపిఎం పార్టీ గుర్తించడం జరిగిందన్నారు. దానిలో ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మ భరోసా ఇళ్లస్థలాలు, రేషన్ కార్డులు పెన్షన్స్ రైతు రుణమాఫీ, రైతు భరోసా ఇంతవరకు కొంతమందికే మాత్రమే వర్తించడం జరిగిందని అన్నారు. మండలంలో పెండింగ్ లో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వెంటనే పూర్తి చేసి రైతులకు సాగు నీటిని అందించాలని కోరారు. అనంతరం తహశీల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వినోద్ నాయక్ , సీనియర్ నాయకులు పాపా నాయక్, దయానంద్, కోటిరెడ్డి ,మట్టారెడ్డి ,విజయ్, కాంతారావు దుర్గయ్య ,శాంతమ్మ ,సుభాని, మట్టయ్య శ్రీహరి పాల్గొన్నారు.

రైతులకు బ్యాంకు రుణాలివ్వాలి



చింతపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో సాగుచేసు, కొంటున్న రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, నారి ఐలయ్య ప్రభుత్వాన్ని, డిమాండ్ చేశారు. మంగళ వారం రోజున చింతపల్లి మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజమూరు కురంపల్లి నేను గ్రామాల్లో తీవ్రమైన మంచినీటి సమస్య ఏర్పడిందని వెంటనే అట్టి సమస్యను పరిష్కరించాలని కోరారు .చింతపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ఉపాధి పనులు జరుగుతున్న పనిచోట కనీస సౌకర్యాలు కల్పించడం లేదని, ముఖ్యంగా పని చేసి ఆరు వారాలు దాటినా వేతనాలు ఇవ్వకపోవడం మూలంగా కార్మికుల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనందు మండల కార్యదర్శి ఉడుగుండ్ల రాములు మండల కమిటీ సభ్యులు పోలె యాదయ్య. ఆరకంటి పెద్దయ్య. కడారి బాలయ్య. వెంకటయ్య కృష్ణయ్య, ఆరె కంటి శీను హైతపాక యాదయ్య, ఏర్పుల మైదయ్య తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా



విఫలమైందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. మంగళవారం ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసంతహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా 12 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గ్రామీణ ప్రాంతాల్లో అనేక కొర్రీలు పెట్టి ఇవ్వడం లేదన్నారు. అనంతరం తహసీల్దార్ గగులోతు ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు.ధర్నాలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్, మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, నాయకులు గడగోజు రవీంద్రచారి, కట్టబక్కయ్య ,జాల రమేష్ ,ఊట్కూరు యాదయ్య, ఊట్కూరు సుజాత శ్రీను, జాల ఆంజనేయులు ,నంద్యాల రాంరెడ్డి ,చిలుముల కృష్ణ య్య, పెంజర్ల కృష్ణ పాల్గొన్నారు.

నకిరేకల్ : నకిరేకల్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న కనీస వసతి సౌకర్యాల సమస్యలను పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి ఉద్యమాలకు సిద్ధమవుతామని సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి హెచ్చరించారు. మంగళవారం సిపిఐ ఎం పార్టీ



ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలోని గోరింకలపల్లి గ్రామం నుండి మోదుని గూడెం గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, పట్టణ కార్యదర్శి ఒంటపాక వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులుకొప్పుల అంజయ్య, చెన్న బోయిన నాగమణి, బహు రోజు ఇందిర, ఒంటెపాక కృష్ణ, యరకలి అంజయ్య, పైళ్ల లింగయ్య, గింజల లక్ష్మి, గురుజస్వరూప, పాలడుగు పరమేష్, బొడ్డుపల్లి లక్ష్మీ నరసయ్య, సాకుంట్ల నరసింహ, మర్రి వెంకటయ్య, యానాల వెంకట రంగారెడ్డి, బండమీది ఎల్లయ్య పన్నాల శశికళ, ఏర్పుల తాజేశ్వర్, దోరేపల్లి ఎల్లయ్య, మర్రి ఎల్లయ్య, షాబాద్ బిక్షం రెడ్డి, మాచర్ల బిక్షం, గ్యార సైదులు పాల్గొన్నారు.

మునుగోడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం



అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు . సీపీఐ(ఎం) సర్వే సందర్భంగా వచ్చిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ నరేందర్‌కు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు , పింఛన్ , ఇందిరమ్మ ఇల్లు , ఇండ్ల స్థలం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక లబ్ధిదారునికి అందించాలని కోరారు. గ్రామాలలో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం లేక గ్రామాలలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ , మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్ , యాస రాణి శ్రీను,వేముల లింగస్వామి , యాట యాదయ్య , పగడాల కాంతయ్య , లింగస్వామి , వంటేపాక రమేష్, ఎర్ర సుధాకర్ , ఎర్ర మహేందర్ తదితరులు ఉన్నారు.

క్లాక్ టవర్ : ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమీని ఇండ్ల



స్థలాలాలకు పంపిణి చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి అన్నారు. మంగళవారం ఆ పార్టీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా కనగల్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆకనగల్, రామచంద్రపురం తదితర గ్రామాల్లో ఇండ్లస్థలాలు ఇండ్లు వెంటనే ఇవ్వలని తెలింపారు. కొన్ని గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి కూలిపోయే దశకు చేరాయని పంపిణీ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి వెంటనే అర్హులైన పేదలకు ఇండ్ల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కనగల్ మండల కార్యదర్శి కానుగు లింగస్వామి మండల కమిటీ సభ్యురాలు సుల్తానా ,ఎండీ అక్రమ్, బ్రహ్మాండరెడ్డి, రామలింగమ్మ కట్ట నర్సింహా, రాములు, సైదులు, వెంకటమ్మ నర్సమ్మ, పార్వతమ్మ ,కృష్ణయ్య, లింగయ్య, సయులు, వెంకన్న ,మారయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : నల్గొండ జిల్లా పెద్దవూర మండలం



శిరసనగండ్ల లో పెదలు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పేదలకు సాగుచేసుకుంటున్న భూములకు పెట్టాలు ఇవ్వాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ,తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. సీపీఐ(ఎం) సర్వే బృందం దృష్టికి వచ్చిన సిరసనగండ్ల గ్రామంలో 93 సర్వే నెంబర్ లో 30 దళిత కుటుంబాలు పోరంబోకు భూమిని 15 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నారని వీరికి వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, మండల నాయకులు ఎస్ కె బషీర్, దొరపల్లి మల్లయ్య,దొంతల నాగర్జున, నాయకులు తుడుం వెంకటయ్య, దొరపెల్లి సైదులు, దోరపల్లి వెంకన్న, సైదమ్మ, లక్ష్మమ్మ, డి నరేష్ పాల్గొన్నారు.

నార్కట్ పల్లి : ఇటీవల కాలంలో నీటి ఎద్దడికి నార్కెట్ పల్లి



మండలంలో సుమారు 2000 ఎకరాలు వరి పంట ఎండిపోయిందని ఎకరాకు 30 వేల రూపాయలు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆ పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎమ్మార్వో వెంకటేశ్వరరావు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్, దండు రవి,ఆమనగంటి ఐలయ్య, సోమనబోయిన సైదులు, బుల్లెద్దు సైదులు, కట్ట రామచంద్రం, భగవంత రెడ్డి, శాఖ కార్యదర్శులు దండు నాగరాజు, శ్రీను, అలుగుబెల్లి లింగారెడ్డి, పంగ బిక్షం, దామర గోపాల్, సత్విక్ శంకర్, అంతటి సత్యనారాయణ, యాదయ్యచారి పాల్గొన్నారు.

నిడమనూరు : మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం గతంలో పేదలఇండ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన



భూమి నీ వెంటనే పంపిణీ చేయాలనీ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూరెపల్లి, వేంపాడ్, రేగులగడ్డ,గ్రామాలలో పేదలు సగం డబ్బులు చెల్లించి మిగతా సగం ప్రభుత్వం కలిపి ఇండ్ల స్థలాలు కొనుగోలు చేశారాని, పట్టాలు ఇచ్చి వదిలేశారని తెలిపారు. అనంతరం తహసీల్దార్ జంగాల కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురవయ్య, మలికంటి చంద్రశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, నల్లబోతు సోమయ్య,వెంపటి మహేష్, నాగరాజు, కొండేటి సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

నవ తెలంగాణ -నకిరేకల్

రంగారెడ్డి జిల్లా న్యాయవాది ఇజ్రాయిల్ హత్యకు నిరసనగా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు కోర్టు విధులకు దూరంగా ఉన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పూజర్ల శం భయ్య మాట్లాడుతూ న్యాయవాదిని హత్య చేసిన దుండగులను వెంటనే గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యక్షులు పులి పాపయ్య, ప్రధాన కార్యదర్శి దొడ సోమయ్య, న్యాయవాదులు పగడాల మదన్మోహన్, నోముల గోవిందరాజులు, జాల కొమరయ్య వంగాల నర్సి రెడ్డి, ఎండి. హఫీజ్, నోములు మనోహర్, గరిగంటి ఓంకార్, చౌగోని నాగరాజు, ఉప్పల వెంకటరమణ, వంగూరి వెంకన్న, పి. మురళీక్రిష్ణ, బట్టు విజయ్ పాల్గొన్నారు.

సంత వేలం పాట నేటికి వాయిదా

నవతెలంగాణ - నాంపల్లి

సుమారు ఏడు సంవత్సరాల తర్వాత మండల కేంద్రంలోని సంత, గ్రామపంచాయతీకి సంబంధించిన నాలుగు దుకాణాల సముదాయానికి మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణలో దేవరకొండ డిఎల్‌పిఓ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఏడు సంవత్సరాల క్రితం చివరిసారిగా సంతకు రూ.60 వేల వచ్చాయి. అప్పటినుండి ఇప్పటివరకు సంత నిర్వహించలేదు. ప్రస్తుతం సంత సర్కారు వారి పాట 1,45,000 నిర్ణయించగా ఒకేసారి 60 వేల నుండి 1,45,000 రూపాయలకు ఎలా పెంచుతారని వేలం పాటలో పాల్గొన్న ఆరుగురు సభ్యులు, గ్రామస్తులు అభ్యంతరం తెలపగా డి ఎల్ పి ఓ 74 వేల రూపాయలతో వేలం ప్రారంభించారు. అయినప్పటికీ ప్రభుత్వం నిర్ణయించిన ధర రాకుండా 80, 500 రూపాయల వద్ద వేలం ఆగిపోవడంతో సంత వేలంపాట బుధవారం వాయిదా వేశారు. అదేవిధంగా నాలుగు దుకాణాల వేలంపాటకు ఎవరు ముందుకు రాకపోవడంతో వేలం నిర్వహించలేదు. సంతా, దుకాణాల వేలం పాటలో పాల్గొనదలచిన వారు బుధవారం ఉదయం 10 గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సంతకు ఐదువేల రూపాయలు, షాపులకు ఒక్కొక్క షాపుకు మూడు వేల రూపాయల చొప్పున డిపాజిట్ చేసి వెంటనే వేలంపాటలో పాల్గొనాలని డిఎల్‌పిఓ తెలియజేశారు. ఏడు సంవత్సరాల నుండి ఇప్పటివరకు వేలం పాట నిర్వహించకుండా వసూలు చేసిన సంత డబ్బులు, దుకాణాల కిరాయి డబ్బులు ఎవరు తీసుకున్నారని దానిపై తగిన విచారణ చేయాలని డిఎల్‌పిఓ ను ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఝాన్సీ, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, నాంపల్లి మాజీ ఉపసర్పంచ్ ఎదుళ్ళ రాములు, పానగంటి వెంకటయ్య, రమేష్, సంజీవ, కొండయ్య, శేఖర్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



మాజీ సర్పంచ్‌కు పరామర్శ

నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్

మండలంలోని కాల్వపల్లి తండా మాజీ సర్పంచ్ నామ అలెగ్జాండర్ అనారోగ్యంతో బాధపడుతున్నారని విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు భోగవెల్లి వెంకటరమణచౌదరి మంగళవారం అలెగ్జాండర్ నివాసాని చేరుకోని పరామర్శించారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం రూ.31వేల ఆర్థిక సహాయం అందచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు నూకపంగు శ్రీనివాస్, మల్లికంటి రేణుబాబు, తక్కెళ్లపల్లి శ్రీనివాస్, బోగబోయిన రాజు, ధనావత్ నెహ్రూనాయక్, ధనావత్ సూర్యనాయక్, ధనావత్ సైదానాయక్, బాణావత్ సైదానాయక్, మాలోతు రవినాయక్, దుండిగల శ్రీను, ధనావత్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
బుధవారం మార్చి 26, 2025 www.navatelangana.com

జీవితంలో విద్యార్థి దశ చాలా ముఖ్యమైనది



- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

నవతెలంగాణ-చిలుకూరు

జీవితంలో విద్యార్థిదశ చాలా ముఖ్యమైనదని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తనిఖీ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు సమయపాలన పాటిస్తూ మంచిగా చదువుకోవాలని సూచించారు. పిల్లలతో మాట్లాడుతూ మంచి భోజనం అందిస్తున్నారా అన్ని సబ్జెక్టులు మంచిగా అర్థమవుతున్నాయా అని తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ నరసింహ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి స్థాయి నుండే సత్ప్రవర్తన తో పాటు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచిస్తూ పై స్థాయికి ఎదగాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, ఉపాధ్యాయులు రాజారావు, కోదండ రామయ్య వెంకటేశ్వరరావు, గుండు ఆదినారాయణ పాల్గొన్నారు.

పాఠశాలకు పెయింటింగ్ వేయించిన స్టాఫ్

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలంలోని సింగారెడ్డిపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్టాఫ్ తమ సొంతఖర్చుతో పాఠశాలకు పెయింటింగ్ వేయించారు. దాతలు హెచ్ఎం, స్టాఫ్, బి నరేందర్ రూ.5వేలు, నల్ల శ్రీనివాసులు రూ.10వేలు, సిహెచ్ ప్రమీల రూ.10వేలు, పి.ఐమావతి రూ.5వేలు, బి.సరిత రూ.5వేలు వీరందరూ కలిసి సింగారెడ్డి పాలెం బడికి పెయింటింగ్ వేయించినందుకు ప్రధానోపాధ్యాయులు బి నరేందర్ ధన్యవాదాలు తెలిపారు.

పొంచి ఉన్న ప్రమాదం



- శిథిలావస్థకు చేరిన బ్రిడ్జి
- సుమారు 70 ఏండ్ల క్రితం డంగుసున్నం, రాతితో నిర్మించిన బ్రిడ్జి
- అడుగు భాగాన తేలిన ఇనుప చువ్వలు
- ఎప్పుడు కూలుతుందోనని భయాందోళనకు గురౌతున్న ప్రయాణికులు
- నిర్లక్ష్యం వీడని అధికారులు

నవతెలంగాణ-నూతనకల్

సుమారు 70 ఏండ్ల క్రితం మండల పరిధిలోని గుండ్ల సింగారం శివారులో గల పాలేరు వాగుపై దంతాలపల్లి సూర్యాపేట ప్రధాన రహదారిపై డంగు సున్నం ఇనుప సువ్వలు రాతితో నిర్మించిన బ్రిడ్జి గత ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షానికి బ్రిడ్జి పైనుండి నీరు పోవడంతో ఒక్కరోజు పూర్తిగా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అప్పుడే కోతకు గురి అయిన బ్రిడ్జిని గుర్తించిన ఆర్ అండ్ బి అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేసి కోతకు గురి అయిన ప్రాంతాన్ని పూర్తిగా పునర్నిర్మాణం చేపట్టారు. రాకపోకలు సాఫీగా జరిగేటట్లు చర్యలు తీసుకున్నారు. ఈ ప్రధాన రహదారిపై సూర్యాపేట నుండి దంతాలపల్లి, వరంగల్, కరీంనగర్, ఏటూర్ నాగరం వరకు ఇటు బంగ్లా, మహబూబాబాద్ వరకు, గోరంట్ల తుంగతుర్తి తిరుమలగిరి నుండి జగదిరిగుట్ట వరకు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సెమి డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులతో పాటు సిమెంటు, మట్టి ఫెర్టిలైజర్‌తో భారీ బరువు కలిగిన వాహనాలు రోజులో 24 గంటలు ప్రయాణం చేస్తుంటాయి. ఇంత రద్దీగా ఉండే ఈ రోడ్డుపై దశాబ్దాల క్రితం కట్టిన బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకొని అడుగు భాగాన ఇనుప సువ్వలు తేలి ఉన్నాయి. మళ్లీ వర్షం కురిసినా.. భారీ వాహనాలు ప్రయాణం చేసినా బ్రిడ్జి కూలే ప్రమాదం ఉంది. కాబట్టి అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరుకున్న బ్రిడ్జిని పూర్తిగా పరిశీలించి పునర్నిర్మానం చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.



చువ్వలు తేలిన బ్రిడ్జీ అడుగు భాగం

పనులు ప్రారంభానికి కృషి చేస్తున్నాం: ఆర్ అండ్ బీ ఏఈఈ యుగంధర్

గత ఆగస్టు నెలలో బ్రిడ్జి కోతకు గురైన వెంటనే స్థానిక శాసనసభ సభ్యులు మందుల సామెల్ రోడ్డు రవాణా శాఖ మంత్రికి రాష్ట్ర ఉన్నత అధికారులకు ప్రతిపాదనలు పంపారు. అధికారికంగా ఆర్అండ్‌బి ఉన్నతాధికారులకు శాఖ పరంగా ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.13.5 కోట్ల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. (బ్రిడ్జి నమూనా పని)డిజైన్ వర్క్ ప్రతిపాదనలో ఉందని పూర్తికాగానే వెంటనే టెండర్‌కు పిలిచి టెండర్ అయిపోగానే పనులు ప్రారంభ ప్రారంభించనున్నట్లు తెలిపారు.

వెంటనే బ్రిడ్జిని పునర్నిర్మాణం చేపట్టాలి: సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం



ఆర్ అండ్‌బీ అధికారులు తుంగతుర్తి శాసనసభ సభ్యులు వెంటనే స్పందించి ఈ వేసవి కాలంలో నీరు లేని సమయంలో బ్రిడ్జి పునర్నిర్మాణం చేపట్టి రానున్న ప్రమాదాన్ని నివారించాలని డిమాండ్ చేశారు. వేసవికాలంలో వాగులో నీరు లేనందున నిర్మాణం చేయడానికి అనుకూలంగా ఉంటుందని గుర్తు చేశారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ముఖ్యమంత్రి సభకు ముమ్మర ఏర్పాట్లు



- సభా స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

హుజూర్‌నగర్ పట్టణంలో ఈనెల 30న ఉగాది పర్వదినాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభానికి గాను నిర్వహిస్తున్న బహిరంగ సభకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సభా ఏర్పాట్లను మంగళవారం జిల్లా ఎస్పి నరసింహతో కలిసి పరిశీలించి మాట్లాడారు. హెలిప్యాడ్ వద్ద విద్యుత్ స్తంబాలు తొలగించి ఆ లైన్‌లో ఉన్న విద్యుత్ సరఫరాను వేరే రూట్‌లో సరఫరా చేయాలని, హెలిప్యాడ్ నుండి సభా వేదిక వరకు అప్రోచ్ రోడ్డును వేయాలని, బారికేడ్లు నిర్మించాలని ఆదేశించారు. విఐపి, అధికారుల పార్కింగ్‌ల స్థలాలను పరిశీలించారు.

హెలిప్యాడ్‌ను, అప్రోచ్ రోడ్లు ఈనెల 27 సాయంత్రంలోపు పూర్తి చేయాలని తెలిపారు. పలు చోట్ల పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ప్రతి పార్కింగ్‌లో రెండు దారులు తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి సూచించారు. అనంతరం స్థానికంగా హుజూర్ నగర్ ఆర్డీఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పట్లపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎండకాలం కాబట్టి ప్రజలకోసం చల్లని త్రాగునీరు, మజ్జిగ ఏర్పాట్లు చేయాలని ప్రతి సెక్టార్‌కి ఎంపిడిఓ, ఎంపిఓ ఇంచార్జిగా ఉంటూ పంచాయతీ సెక్రటరీలను సపోర్ట్‌గా గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయంతో సభకు వచ్చిన ప్రజలకి త్రాగునీరు, మజ్జిగ అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్, కోదాడ ఆర్డీఓలు శ్రీనివాసులు, సూర్యనారాయణ, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, సీఐ చరమందరాజు, తహసీల్దార్లు నాగార్జున రెడ్డి, కమలాకర్, మంగా, జ్యోతి, కవిత, సైదులు, సురేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

దండు మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు

ఆత్మకూరు(ఎస్): మండల పరిధిలోని నెమ్మికల్ శ్రీ దండు మైసమ్మ తల్లి దేవస్థానంలో మంగళవారం హుండీలు లెక్కింపు చేశారు. 5 నెలల 3 రోజులకు గాను 7,46,490 రూపాయలు వచ్చాయి. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ నల్లగొండ డివిజనల్ ఇన్స్పెక్టర్ బి.సుమతి దేవస్థాన కార్యనిర్వహణ అధికారి, కె.కుశలయ్య, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలంలోని చెట్ల ముకుందాపురం గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పథకంపనిలో భాగంగా 2023-24లో జరిగిన వివిధ రకాల పనుల్లో ప్లాంటేషన్ పనులలో 84శాతం నాటిన మొక్కలు బ్రతికించడం జరిగింది. ఏడు రకాల రిజిస్టర్లు కూడా సక్రమంగానే నిర్వహిస్తున్నారు. ఎస్ఎంఎంఎస్ అటెండెన్స్‌లో చిన్న పొరపాట్లు జరిగి 350 రూపాయలు కూలీలు నష్టపోయినారు. సామాజిక తనిఖీకి వచ్చిన బృందానికి అన్ని పనులు సక్రమంగా సూచించడం జరిగింది. ఈ తనిఖీలో జూలూరి నాగరాణి, అన్నదేవర సత్యనారాయణ, మిరియాల కృష్ణమూర్తి, చెనగాని రామంజమ్మ, ఎఫ్ఏ మామిడి విజయ కుమారి టెక్నికల్ అసిస్టెంట్ జి వెంకటేశ్వర్లు, ఈసీ ఎస్ మహేష్, డి ఆర్ పి, బి చందు, పంచాయతీ కార్యదర్శి, జానకి రాములు పాల్గొన్నారు.

దాతృత్వం చాటుకున్న కోదాడ ఎమ్మెల్యే

నవతెలంగాణ-చిలుకూరు

కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి దాతృత్వం చాటుకున్నారని చిలుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే సొందు అన్నారు. 20 రోజుల క్రితం టిప్పర్ యాక్సిడెంట్‌లో చిలుకూరు గ్రామానికి చెందిన కొండా వర్మకు రెండు కాళ్ల రెండు చోట్ల విరగడం వలన వెంటనే కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి తెలియజేయగానే స్పందించి హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్‌లో ఎమర్జెన్సీ వార్డులో జాయిన్ చేపించి ట్రీట్మెంట్ జరుగుతున్నది అంతేకాకుండా కాలికి కొంత భాగం ప్లాస్టిక్ సర్జరీ చేయించాలి అనగానే విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నాలుగు చోట్ల ప్లాస్టిక్ సర్జరీ చేయించినట్టు తెలిపారు. ఎల్‌వోసి ద్వారా రెండు లక్షల సీఎం సహాయ నిధి నుండి వెంటనే మంజూరు చేయించినట్టు తెలిపారు. చిలుకూరు గ్రామానికి చెందిన మరొక వ్యక్తి కొడారు రాధా ఆరోగ్యం బాగాలేకపోవడంతో సీఎం సాయి నిధి నుండి రెండు లక్షల రూపాయలను ఇప్పించినట్టు తెలిపారు.

కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు

నవతెలంగాణ-గరిడేపల్లి



మండలంలోని రాయినిగూడెం గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు మంగళవారం సేవా కార్యక్రమాలను నిర్వహించారు. హుజూర్నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు చెందిన ఎన్ఎస్ఎస్ విభాగం-1 స్పెషల్ క్యాంపులో భాగంగా మూడవరోజు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను చేపట్టారు. గ్రామంలోని డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్త చదారాన్ని మట్టి కుప్పలను తొలగించారు. గ్రామంలోని కాల్వపల్లి రోడ్డు, బొడ్రాయి బజారు ఇతర కాలనీలలోని రోడ్లను శుభ్రం చేయడమే కాకుండా మురుగు కాలవలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి మురుగునీరు సక్రమంగా వెళ్లే విధంగా శుభ్రం చేశారు. కార్యక్రమంలో హుజూర్నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి నాగార్జున, ఎస్ బాలరాజు, అధ్యాపకులు డాక్టర్ నగేష్, వి లక్ష్మీనారాయణ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జెఏసి టిఏ సైదా నాయక్ పాల్గొన్నారు.

రాయిని గూడెం వాసికి డాక్టరేట్



నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని రాయినిగూడెం గ్రామానికి చెందిన గుండు పూర్ణచంద్రరావు డాక్టరేట్ పొందినట్లు మంగళవారం ఆయన కుటుంబ సభ్యులు, మాజీ సర్పంచ్ గుండు గురవయ్య తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ డిపార్ట్మెంట్ లోని ఐటి విభాగంలో డాక్టర్ బిబి నరసింహ పర్యవేక్షణలో ఆన్ ఎఫెక్టివ్ మెకానిజం ఫర్ ఫేక్ న్యూస్ డిటెక్షన్ అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు. ఈ పరిశోధన చేసినందుకు ఉస్మానియా యూనివర్సిటీ గెజిట్ ద్వారా గుండు పూర్ణచంద్రరావుకు డాక్టరేట్ ప్రధానం చేశారు. గీత కార్మిక వృత్తిలో ఉన్న కుటుంబంలో జన్మించి నేడు డాక్టరేట్ పొందడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

అదనపు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం

నవతెలంగాణ-తిరుమలగిరి



వాటర్ షెడ్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెరుగుతున్న భూతాపాన్ని తగ్గించడం కొరకు భూగర్భ జలాల పెంపు కొరకు తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కల్పించినందుకు గాను మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) పి. రాంబాబు చేతుల మీదుగా సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడీ అప్పారావు, ఎంపిడిఓ గోపి, ఎంఇఓ బాలు నాయక్ పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవ తెలంగాణ-సూర్యాపేట



ప్రజా సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని పేర్కొన్నారు. ఎస్సారెస్పీ కాల్వ పరిధిలోని తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నియోజకవర్గంలో వేలాది గ్రామాలలో వరి పంట పూర్తిగా ఎండిపోయిందని తెలిపారు. ఎండిపోయిన పంటలకు ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. గ్రేటర్ హైదరాబాదులో 90 శాతం వడ్డీ మినాయింపు ఇచ్చి ఆస్తి పన్నును ప్రజల నుండి వసూలు చేస్తున్నారని రాష్ట్రంలోని మునిసిపాలిటీలు, నగర పంచాయతీలలో వడ్డీ మాపి లేకుండా మొత్తం ఇంటి పన్నును కట్టాలని చెప్పడంలో అర్థం లేదన్నారు. అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు ప్రారంభించి రోజు కూలి 600 ఇచ్చి 200 రోజులు పనులు కల్పించాలని కోరారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నేడు జరిగే కలెక్టరేట్ రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

పెన్‌పహాడ్ : మార్చి 26న సూర్యాపేట కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం లింగాల గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని వెంటనే స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. పెన్పాడు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పింఛన్లు, రుణ మాఫీ, రైతు భరోసా అమలు చేయాలని కోరారు. ఉపాధి హామీ పనులు అన్ని గ్రామాలలో ప్రారంభించి అర్హులైన వారందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరారు. అనేక గ్రామాలలో, ఆవాసాలలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తాగునీటి ఎద్దడి నివారణకు అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం శాఖ కార్యదర్శి బుచ్చి రాములు. ప్రజా సంఘాల నాయకులు అనీలు. లొడంగి మధు. సుజాత. దుర్గయ్య. కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



మునగాల: సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే దర్నాను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు తెలిపారు. మంగవారం కొక్కిరేణిలో పార్టీ గ్రామశాఖ సమావేశం ములకలపల్లి సైదులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజకిచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. దర్నాకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి నందిగామ సైదులు,రేఖ లింగ య్య,మాజీ సర్పంచ్, ఉప సర్పం చ్. రావులపెంట వెంకన్న, బ్రహ్మం, సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ శంబయ్య,డివైఎఫ్ఐ గ్రామ కార్య దర్శి మామిడి గురుమూర్తి, ఇం టూరి హుస్సేన్, ములకలపల్లి నా గరాజు రావులపెంట శేషగిరి పా ల్గొన్నారు.



పోరుబాట ధర్నాను జయప్రదం చేయాలి: మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు

ప్రజా సమస్యల పరిష్కారానికి సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) నిర్వహించే పోరుబాట ధర్నాను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో చందా చంద్రయ్య అధ్యక్షతన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు బోళ్ల కృష్ణారెడ్డి, మండవ వెంకటాద్రి, మామిడి గో పయ్య, వీరబోయిన వెంకన్న, వెంకన్న పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరంతర పోరాటం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

గ్రామాలలో పేరుకుపోయిన మౌలిక సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హుజూర్‌నగర్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం డిప్యూటీ తహసీల్దార్ నాగేంద్రకు మెమోరాండం అందజేశారు. మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ఈ నెల 10 నుండి 22 వరకు సీపీఎం ప్రజా పోరుబాటలో భాగంగా మండల స్థాయిలో గ్రామ వార్డులలో సర్వే నిర్వహించామని తెలిపారు. తమ దృష్టికి అనేక సమస్యలు వచ్చాయని పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించండి. ముఖ్యమైన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టపు సైదులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు శ్రీలం శ్రీను, మండల కమిటీ సభ్యులు తంగేళ్ల వెంకట చంద్ర, నూకల లక్ష్మీనరసింహా, కొప్పుల నాగమ్మ, షేక్ ఖాసీం, షేక్ సైదా, పిన్నపురెడ్డి, వెంకటరెడ్డి, సిద్దిల వెంకటయ్య, మాడూరి, నరసింహాచారి, నెట్టే వెంకటేశ్వర్లు, చింతకుంట్ల సైదయ్య, బండి గోపి, ఆవుల సైదులు, తంగేళ్ల గోపరాజు, బొమ్మగాని సైదులు, మేగడ రాములు, చింతకుంట్ల వీరయ్య, అన్నపునేని మాధవరావు, సైదమ్మ, నూకల అంజయ్య, శ్రీను, కొరివి శ్రీను, బాస్కర్, చెంబయ్య సీతారాముల శ్రీను, బాగ్యమ్మ, అరుణ, రహీం పాల్గొన్నారు.



గడ్డిపల్లిలో అరవిందో ధ్యాన మందిర ఉత్సవాలు

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో ఏప్రిల్ 1నుంచి 4వరకు అరబిందో ధ్యాన మందిర ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ధ్యాన మందిర కమిటీ సభ్యులు తెలిపారు. గడ్డిపల్లిలో మంగళవారం ఏడు గ్రామాలకు చెందిన ముఖ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీ అరవిందో ధ్యాన మందిర 53వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని కమిటీలో నిర్ణయించారు. వార్షికోత్సవాన్ని నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీని ఈ సందర్భంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డిపల్లి మాజీ సర్పంచులు సుధాకర్ రెడ్డి, నాగేశ్వరరావు, కుతుబ్షాపురం మాజీ సర్పంచ్ భాస్కర్ పాల్గొన్నారు.

గేమ్ చేంజర్ అలేఖ్య

- హ్యాండ్ బాల్ క్రీడలో రాణిస్తున్న పేదింటి ఆణిముత్యం
- అంతర్జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యమంటున్న అలేఖ్య



నవ తెలంగాణ-చివ్వెంల

క్రీడలతోనే శారీరక ధృడత్వం సాధ్యమౌతుంది. మానసిక ఉల్లాసం కలుగుతుంది గెలుపో టములను విశ్లేషస్తుంది. అందుకే విద్యతో పాటు ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిపుణులు, మేధావులు సూచిస్తుంటారు. విద్యార్థి దశలోనే ఏదేని క్రీడల్లో రంగప్రవేశం చేస్తే భవిష్యత్తులో రాణించడానికి అవకాశం ఉంటుందని భావించింది ఓ విద్యార్థిని.. రొటీన్ క్రీడలు కాకుండా తనకంటూ ఓ గుర్తింపును సాదించాలనే పట్టుదలతో హ్యాండ్ బాల్‌ని తన క్రీడగా ఎంచుకొని అందులో రాణిస్తూ తనదైన ముద్ర వేస్తుంది అలేఖ్య.

పాఠశాల స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎంపిక

అలేఖ్య 8 తరగతి చదువుతున్నప్పుడు రాష్ట్ర స్థాయిలో జరిగే హ్యాండ్ బాల్ పోటీలకు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో హ్యాండ్ బాల్ క్రీడ వైపు తన గోల్‌ను ఎంచుకుంది. 2022లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన 6వ ఇంటర్ సొసైటీ లీగ్‌లో మెడల్ సాధించి తనకంటూ ఓ గుర్తింపును సొంతం చేసుకుంది. 2023 ఆదిలాబాద్ జిల్లాలో 7వ ఇంటర్ సొసైటీలో తన ప్రతిభ కనబర్చి మెడల్ సాధించింది. 2023 సంవత్సరంలో హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి సిఎం కప్ క్రీడల్లోను మెడల్ గెలుచుకుంది. 2024లో హన్మకొండలో నిర్వహించిన సిఎం కప్ క్రీడల్లోను ఓ మెడల్ తెచ్చుకుంది అలేఖ్య. 2024లో మహబూబ్ నగర్, ఆసిఫాబాద్, మంచిర్యాల, మహబూబ్ నగర్ కోస్గిల్లో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ క్రీడలో మెడల్స్ సాధించి తన ప్రతిభను చాటుకుంది. 2024లో రాజస్తాన్ నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో మెడల్ గెలుచుకుంది. 2025లో హైదరాబాద్‌లో జరిగిన జాతీయ క్రీడా పోటీల్లో తన సత్తా చూపించి ఈ సారి గోల్డ్ మెడల్ మెడలో వేసుకుంది.

అలేఖ్య కుటుంబ నేపథ్యం.. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం వట్టిఖమ్మం పహాడ్ గ్రామానికి చెందిన మొండికత్తి అనిల్ కుమార్, ఉమా దంపతులకు కూతురు అలేఖ్య, కొడుకు అఖిల్ ఉన్నారు. వీరిది నిరుపేద కుటుంబం తండ్రి కార్ డ్రైవర్, తల్లి ఓ అసుపత్రిలో ప్రైవేట్ నర్సుగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం అలేఖ్య సూర్యాపేట మండలం ఇమాంపేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం బిపిసి చదువుతోంది. 8వ తరగతిలో గురుకుల పాఠశాలల తరుపున రాయపర్తి స్పోర్ట్స్ అకాడమీలో చోటు దక్కించుకుని అక్కడ కోచ్ మీనా ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో ఇప్పటి వరకు పాఠశాలల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు 12 మెడల్స్ సాధించి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తోంది.

'జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించగలిగాను, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అంతర్జాతీయ స్థాయిలో హ్యాండ్ బాల్ పోటీలకు అర్హత సాధించి అక్కడ గోల్డ్ మెడల్ సాధించడమే నా లక్ష్యం' అని అలేఖ్య చెబుతోంది. తన బాబాయ్ పోలీస్ కానిస్టేబుల్ యల్లయ్య చెప్పిన మాటలు అయన ప్రోత్సాహం నాకు ఎంతగానో ధైర్యాన్ని ఇచ్చాయని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి ఆర్థిక చేయూతనిస్తే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నా తల్లి దండ్రులతో పాటు మా గురుకుల పాఠశాలకు, మన రాష్ట్రానికి, దేశానికి అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధిస్తానంటోంది.

విజ్ఞాన విహారయాత్రలో విద్యార్థుల సందడి



నవతెలంగాణ-తిరుమలగిరి

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా స్కూల్స్ (పీఎంశ్రీ) పథకానికి తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్ సెలెక్ట్ కావడంతో పాఠశాలకు ఉచితంగా ఎక్స్‌పోజర్ విజిట్ అవకాశం కల్పించడం జరిగింది. ఎక్స్‌పోజర్ విజిట్‌లో భాగంగా తెలంగాణ మోడల్ స్కూల్ అనంతారం విద్యార్థులు, ఉపాధ్యాయులు హైదరాబాదులోని బిఎమ్ బిర్లా ప్లానిటోరియం, మ్యూజియం, తెలంగాణ సచివాలయం, అంబేద్కర్ విగ్రహం లను సందర్శించారు. ఈ సందర్భంగా బిర్లా ప్లానిటోరియం ను ఉద్దేశించి ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ మాట్లాడారు. ఈ ఎక్స్‌పోజర్ విజిట్స్ వలన విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, చారిత్రక నేపథ్యం మరియు మానసిక ఉల్లాసం పెంపొందుతుందని తెలిపారు. ఈ విజ్ఞాన విహారయాత్రలో ఉపాధ్యాయులు మోహన్, వనిత, చాంద్ పాషా, ఇందిర, స్వాతి,భరత చారి, జగన్,నర్సయ్య, మధుకర్, లక్ష్మయ్య, యాకుబ్ పాషా, రాజు, వెంకటయ్య జోసెఫ్, పద్మ, మరియు వీరమల్లు, సుధాకర్, రాములు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రథమ స్థానం అభినందనీయం

నవతెలంగాణ-కోదాడటౌన్



రాష్ట్రస్థాయి క్రీడల్లో సత్తాచాటిన విశ్రాంత ఉపాధ్యాయుడు, పౌరాణిక రంగస్థలం నటుడు, విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్ట జగన్మోహన్‌రావును శ్రీమన్నారాయణ కాలనీ రచ్చబండ సభ్యులు మంగళవారం అభినందించారు. కోదాడలో జరిగిన రాష్ట్రస్థాయి విశ్రాంత ఉద్యోగుల క్రీడా సాహిత్య సంస్కృతిక పోటీలలో పద్యాల పోటీల విభాగంలో జగన్మోహన్ రావు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం పట్ల శ్రీమన్నారాయణ కాలనీ రచ్చబండ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలుపి వారిని ఘనంగా సన్మానించారు. మునుముందు జరిగే క్రీడా పోటీల్లో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు వీరయ్య మట్టపల్లి రావు, కస్తూరి రాములు, కేతిరెడ్డి రామిరెడ్డి, బెల్లంకొండ గోవర్ధన్, రామినేని సత్యనారాయణ, చామర్తి బ్రహ్మం, గంగిరెడ్డి వెంకటరెడ్డి, డోర్నిస్,నక్క చంద్రం, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-అడ్డగూడూరు



అడ్డగూడూరు తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ హనుమంతరావు మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు.పలు రికార్డులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని డిప్యూటీ తహసీల్దార్ సత్యనారా యణను ఆదేశించారు. అనంతరం అడ్డగూడూరు రైతు వేదిక పక్కన ఉన్న 48వ సర్వే నెంబర్లు ఉన్న 16 గుంటల భూమిని తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు కావాల్సిన స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓశంకరయ్య, ఎంపీ ఓ ప్రేమలత, ఆర్ఐ ఉపేందర్, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కనువిందు చేసిన సుడిగాలి

నేటిచిత్రం

నవతెలంగాణ-రామన్నపేట



ప్రకృతిలో ఏ కాలానికి ఆ కాలం ఒక ప్రత్యేకతలను సంతరించుకుంటాయి. వృక్ష, జంతు, జీవజాలం బతికి మనుగడ సాగించాలంటే ఈ కాలాలపైనే ఆధారపడి ఉంటుంది. రామన్నపేట మండలకేంద్రంలోని చిట్యాల రోడ్డులో మంగళవారం ఒక్కసారిగా అత్యంత వేగం ఒక సుడిగాలి ఏర్పడి దుమ్ము, ధూళి, చెత్తాచెదారం అంతా సుమారు ఒక ముప్పై మీటర్ల ఎత్తుకు ఒక పది మీటర్ల వెడల్పుతో సుడి తిరుగుతూ కనిపించింది.నాలుగు వైపులా ఒకేసారిగా గాలి రావడంతో కేవలం రెండు నిమిషాలలో ఏర్పడిన సుడిగాలి రావడం, పోవడం, కనువిందు చేయడం కనిపించింది.

న్యాయవాది ఇజ్రాయిల్ హత్యను ఖండిస్తున్నాం

- ఐలూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

చంపాపేటలో జరిగిన న్యాయవాది ఇజ్రాయిల్ హత్యను తీవ్రంగా ఖండిస్తూ న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళ వారం భువనగిరిలో నిర్వహి oచిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయవాది కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. హత్య లకు పాల్పడుతున్న హంత కులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.జిల్లావ్యాప్తంగా భువనగిరి, రామన్నపేట, చౌటుప్పల్, ఆలేరు, గుట్ట, బార్ అసోసియేషన్ తమ విధులను బహిష్కరించి నిరసన తెలియజేయడం జరిగిందని, వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో ఐలూ జిల్లా సహాయ కార్యదర్శి, బొల్లేపల్లి కుమార్, సీసా శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది జగన్మోహన్‌రెడ్డి,బొడ్డు కిషన్, సిద్ధి రాములు, పాల్గొన్నారు.



నూతన గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం మర్రిగూడ మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన గ్రామ శాఖ కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులు బోడ నరసయ్య, గ్రామ శాఖ కార్యదర్శి బోదాసు స్వామి, సహాయ కార్యదర్శి నాతకాని యాదయ్య, గడ్డం లక్ష్మయ్య, కార్యవర్గం గడ్డం భిక్షపతి, గడ్డం యాదమ్మ, సర్వపిల్లి లక్ష్మి, కుడుదుల లక్ష్మి, నాతకాని కిష్టమ్మ, బోడవిజయ, గడ్డం లక్ష్మిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, మండల సహాయకార్యదర్శి పేరబోయినమహేందర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గోరేటి రాములు, మండల కార్యవర్గ సభ్యులు రాగిరి బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.



వీఓఏల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

గ్రామ సంఘం సహాయకుల (వీవోఏ) సమస్యల సాధనకై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఛలో హైదరాబాద్ తరలివెళ్లకుండా వెళ్లకుండా మంగళవారం వీఓఏలను స్థానిక పోలీసులు ముందసు అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించారు.అరెస్టయిన వారిలో వీఓఏల సంఘం నాయకులు వేముల నర్సింహ, మొలుగురి శిరీష,తవిటి స్వప్న, పాశం శ్యామల ఉన్నారు.

జాడలేని ప్రత్యేక అధికారులు

నవతెలంగాణ-బొమ్మలరామరం

గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యాకలశ్రీశైలం అన్నారు మండలంలోని మర్యాల గ్రామంలో మంగవారం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.మాట్లాడుతూ గ్రామాల్లో అనేక సమస్యలు పేరుకపోయి ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుధ్యం పడకేసిందని,వీధి లైట్లు, పరిశుభ్రత లేక కుక్కలు , కోతుల బెడద తో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నా ప్రత్యేక అధికారుల పాలనలో పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.మర్యాల గ్రామంలో తాగునీరు లేక, గ్రామపంచాయతీ నుండి మిషన్ భగీరథ వాటర్ సప్లై లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతు న్నారన్నారు.వెంటనే అధికారులు పట్టించుకుని నీటి ఎద్దడిని తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దేశెట్టి సత్యనారాయణ ,సంపత్, భూపాల్‌రెడ్డి,లలిత, వెంకటేశ్ పాల్గొన్నారు.

న్యాయవాది ఇజ్రాయిల్ హత్యకు నిరసనగా కోర్టు ఎదుట ధర్నా

నవతెలంగాణ-చౌటుప్పల్



రంగారెడ్డి జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాది ఇజ్రాయిల్ హత్యకు నిరసనగా మంగళవారం చౌటుప్పల్ కోర్టు ముందు చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రోజురోజుకు న్యాయవాదుల మీద దాడులు, హత్యలు పెరిగిపోతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్టును ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాది ఇజ్రాయిల్ మృతికి కారణమైన దస్తగిరిని వెంటనే శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేశ్, సహాయకార్యదర్శి జెల్ల రమేశ్, కమిటీ సభ్యులు జక్కర్తి శేఖర్, అల్లి స్వాతి, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, ఎస్ఆర్.బిక్షపతి, బాల్యం వెంకటాచలపతి, రాధాకృష్ణ, వాకిటి నర్సింహారెడ్డి, చామట్ల జంగయ్య, పాల పరమేశ్, గంగదేవి రవీందర్, కానుగుల వెంకటయ్య, ఎమ్‌డి.ఖయ్యూమ్ పాషా, దేశగాని శ్రీశైలం, మేడి సత్యనారాయణ, రాఘవేంద్ర, భరత్‌చంద్ర, శంకర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని కక్కిరేణి గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలుకేంద్రాలను అదనపు కలెక్టర్ జీ .వీరారెడ్డి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలం వరి కోతలు ప్రారంభం కాబోతున్నందున కొనుగోళ్ల కోసం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన అన్ని చర్యలను తీసు కోవాలని స్థానిక అధికా రులను ఆదేశించారు. లోటు పాట్లు లేకుండా చూసుకోవాలని రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట స్థానిక తహసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో భూక్యాయాకుబ్‌నాయక్, ఏపీఎం రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, రైతులు తదితరులు ఉన్నారు.



దశరథను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆలేరుటౌన్

హుదూర్‌పేట మాజీ సర్పంచ్ జంపాల దశరథ అనారోగ్యం కారణంగా సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ మంగళవారం పరా మర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. తొందరగా కోలు కునేలా వైద్యం అందించాలని ఆస్పత్రి వైద్యులకు సూచి ంచారు.ఈ కార్యక్ర మంలో వెంకన్న, జంపాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



మండలానికి సాగునీరందించాలి



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

సాగునీటి వసతీ లేని నారాయణపురం మండలానికి వెంటనే సాగునీరు అందించాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి,దోనూరు నర్సిరెడ్డి,మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం మండలకేంద్రంలోని అమరవీరుల స్మారకభవనంలో తుమ్మల నర్సిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో వారు మాట్లాడారు.ఎట్లాంటి సాగునీరు సౌకర్యం లేక ఈ ప్రాంత రైతులు వర్షాలు ఆధారంగానే వ్యవసాయం చేస్తున్నారన్నారు.సరైన సమయంలో వర్షాలు పడకపోవడంతో భూగర్భజలాలు అడుగంటిపోయి వేసిన పంటలుకు నీరు అందక పూర్తిగా ఎండిపోతున్నాయన్నారు.పెట్టిన పెట్టుబడి వెళ్లే మార్గంకనిపించక ఆందోళనకు గురవుతు న్నారన్నారు. ఎన్నికల్లో హామీలు ఇవ్వడం గెలిచాక మర్చిపోవడం చేస్తున్నారన్నారు.మండలానికి కృష్ణ వాటర్ ఇప్పుడు వచ్చే అప్పుడు వచ్చే అని రైతులను మభ్య పెడుతున్నారన్నారు.ఈ ప్రాంత రైతులు మూసి జలాలైనా ఇవ్వండి అని అడుగుతున్నారన్నారు.కృష్ణా నీటిని శివన్న గూడెం చెరువును నింపుతూ లిఫ్ట్ ద్వారా రాచకొండ నుండి నారాయణపురం మండల రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) పోరుబాట సందర్భంగా ఈనెల 28న తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డులు,ఇండ్లు,ఇళ్ల స్థలాలు,వృద్ధాప్య,వితంతు,వికలాంగుల పెన్షన్స్ వెంటనే మంజూరు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు మల్లేపల్లి లలిత, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల నరసింహ,మండల కమిటీ సభ్యులు శివశట్టి లాలయ్య, కర్తాలభిక్షం, భద్దులవెంకటేశం,శాఖ కార్యదర్శులు గుంటోజు సుదర్శన్‌చారి,కుక్క లంజయ్య, దోనూరు లక్ష్మారెడ్డి,సుర్కంటి పాపిరెడ్డి, బొడ్డుపల్లి లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

వృత్తిదారుల సంక్షేమానికి బడ్జెట్‌లో సరిపడా నిధులు కేటాయించాలి

- జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు

నవతెలంగాణ-భువనగిరి



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వృత్తిదారుల సంక్షేమానికి బడ్జెట్‌లో సరిపడా నిధులు కేటాయించాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు డిమాండ్ చేశారు.మంగళవారం భువనగిరిలోని జ్యోతిబాపూలే విగ్రహం వద్ద జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, రాష్ట్ర ప్రభుత్వ గొర్రెల పంపిణీ పథకాలకు సరిపడా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి స్వయంగా చూస్తున్న పశుసంవర్ధకశాఖ కేటాయింపులు తగ్గిస్తే జీవాల సంరక్షణకు ఏ మాత్రం సరిపోయే అవకాశం లేదని విమర్శించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికొదిలి రాష్ట్ర బడ్జెటులో గొల్ల కురుమలను మొండి చేయి చూపారని విమర్శించారు.ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరానికి మొత్తం రూ. 3,04,965 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టగా ముఖ్యమంత్రి చేతిలో ఉన్న పశు సంవర్ధక శాఖకు బడ్జెట్‌లో కేవలం రూ. 1,674 కోట్లను ప్రతిపాదించారని,ఈ శాఖకు 2023-2024లో రూ2,035కోట్లు కేటాయించగా గత 2024-2025 సంవత్సరంలో రూ. 65కోట్లు తగ్గించి రూ. 1,970 కోట్లు కేటాయించారన్నారు.ఈ సంవత్సరం గత సంత్సరం కంటే రూ. 1,803 తగ్గించి రూ. 1,674 కోట్ల రూపాయలు కేటా యింపులు చేశార న్నారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ, గొర్రెల పెంపకానికి నిధులు కేటాయించ కుండా,గ్రామీణ అభివృద్ధి ఎలా సాధ్యం అవుతుంది ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ఆసంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సిహ్మ,అధ్యక్షులు దయ్యాల నర్సింహ, ఉపాధ్యక్షులు బుడమ శ్రీశైలం, సహాయ కార్యదర్శి ఎల్లాంల సత్యనారాయణ, కొండె శ్రీశైలం,జిల్లా కమిటీ సభ్యులు గంగదేవి జంగయ్య, తెల్జూరి మల్లేష్, నారి వెంకటేష్, క్యాసాని నవీన్, దేవునూరి బాలయ్య, చలమందరాజు, జాన చంద్రయ్య, ఎరబోయిన వెంకటేష్, జాన మల్లేష్ పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారా సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలం హనుమాపురం గ్రామంలో స్థానికంగా ఉన్న రోడ్లు, వీధిలైట్లు, పెన్షన్లు, అర్హులైన వారికి ఇందిరమ్మ గ్రామసభల ద్వారా గుర్తించి పరిష్కారం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య అన్నారు.మంగళవారం స్థానిక కార్యదర్శికి సమస్యలపై వినతిపత్రం అందజేసి మాట్లాడారు. హనుమాపురం నుండి అనంతరం తాజ్ పూర్ రోడ్డు వరకు, అదేవిధంగా కురుమగూడెం నుండి మన్నెవారుపంపు వరకు హనుమాపురం పాలకేంద్రం నుండి బస్వాపూర్ వరకు, హనుమపురం ఎస్సీ కాలనీ నుండి సోమనాథ్ చెరువు వరకు బీటీ రోడ్డును వేయాలని డిమాండ్ చేశారు.హనుమాపురం గ్రామంలో మొత్తం 1150 మీటర్ల వరకు సీసీరోడ్డు అవసరం ఉందని, వెంటనే రోడ్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో వీధిదీపాలు, దోమల నివారణకు దోమల మందును అన్ని వార్డులలో ఫాగింగ్ చేయాలన్నారు. కురుమ గూడెంలో వాటర్‌ఫిల్టర్ కోసం సింగిల్‌ఫేస్ మోటర్, పైపులు, గ్రామంలో ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం రూ.30 వేలు, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను గ్రామసభల ద్వారా గుర్తించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు శాఖ కార్యదర్శి మోటే ఎల్లయ్య ,సహాయకార్యదర్శి బండి శ్రీను, దయ్యాల మల్లేష్,తోటకూరి నాగరాజు, కుసుమ మధు, పిట్టల సత్తయ్య ,కొన్నే పాండు, పిట్టల ఎల్లయ్య, ముద్దం అంజయ్య పాల్గొన్నారు.

చిరువ్యాపారులకు న్యాయం చేయాలి



- సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను పూర్తిచేసి చిరువ్యాపారులకు న్యాయం చేయాలని సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ డిమాండ్‌చేశారు. మంగళవారం పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మున్సిపల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కేంద్రంలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఇరువైపులా సర్వీసు రోడ్డులో ఉన్న తోపుడు బండ్లు, పండ్లు, కూరగాయలు, పూలు అమ్ముకునే వారు, చెప్పులు కుట్టుకునేవారు, కొబ్బరిబోండాలు అమ్ముకునే వారు, మిర్చీ బండ్లు, తమలపాకులు అమ్ముకునేవారు వందలాది కుటుంబాలు వీధినపడనున్నాయని తెలిపారు. చిరువ్యాపారస్తులకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పూర్తిచేసి అప్పజెప్పాలన్నారు. సీపీఐ(ఎం) పోరుబాటలో భాగంగా మున్సిపాలిటీలోని 20 వార్డుల్లోని సమస్యలపై సర్వే చేసి ప్రజలను అడిగి తెలుసుకున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం తంగడపల్లి రోడ్డులో గల అటవీశాఖకు సంబంధించిన కొంత స్థలాన్ని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు శంకుస్థాపన చేశారన్నారు. చిరువ్యాపారస్తులకు అన్ని వసతులతో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించినప్పటికీ మధ్యలో నిలిచిపోయినట్టు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణాన్ని పూర్తిచేసి చిరువ్యాపారస్తులకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు అవ్వారు రామేశ్వరి, నాయకులు బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, భావండ్లపల్లి స్వామి, పర్నె ధర్మారెడ్డి, బాతరాజు దశరథ, బొడ్డు అంజిరెడ్డి, చీకూరి ఈదయ్యగౌడ్, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మకంటి కృష్ణ, చిలివేరు జంగయ్య, మొగుదాల రాములు పాల్గొన్నారు.

27న పాదయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మండలకేంద్రం నుండి జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి మొత్తం మున్సిపల్ పట్టణం నుండి పెద్దరావులపల్లి వరకు గుంతల మయంగా మారి వర్షాలు వచ్చినప్పుడు చెరువులను తలపిస్తున్నాయని వెంటనే రోడ్డు మరమ్మతులను చేపట్టి రోడ్డు వెడల్పును చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల పట్టణ కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి దుబ్బాక జగన్ అన్నారు పాదయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం పాదయాత్ర మండలవ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారాన్ని చేయాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు.పోచంపల్లి నుండి జిల్లాకేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయమై ఇప్పటికే అనేక ప్రమాణాలు జరిగిన ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకునే పరిస్థితితో లేరన్నారు. మండల వ్యాప్తంగా చాలా గ్రామాల్లో రోడ్లు లేక అనేక ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేయాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ సభ్యులు బుగ్గల లక్ష్మయ్య, నాయకులు యాదగిరి, డీవైఎఫ్ఐ నాయకులు నరేష్, లక్ష్మీపతి, నాయకులు రాజు ,సోమయ్య కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: ఆలేరు మండల అభివృద్ధి, పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం సీపీఐఎం ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యవర్గ సభ్యులు జూకంటి పౌల్, మండల కమిటీ సభ్యులు మిట్ట శంకరయ్య కోరారు. పాదయాత్ర విజయవంతం కోరుతూ ఉపాధికూలీలతో కలిసి కరపత్రం విడుదల చేసి మాట్లాడారు.ఆలేరు మండలంలోని గుండ్లగూడెం, పటేల్ గూడెం, శ్రీనివాసపురం, శివలాల్ తాండ గ్రామాలలో అండర్ బ్రిడ్జి కావాలని,పాత హైవే రోడ్డును రోడ్డు పనులు చేపట్టాలని, అంతర్గత రోడ్డు నిర్మించాలని లక్ష్యంతో పాదయాత్ర చేపడుతున్నా మన్నారు. దేవాదుల ప్రాజెక్టు కాలువను నీళ్లు ఇవ్వాలని కోరుతూ సంతకాల సేకరణ నిర్వహించారు.25 ఏండ్ల నుండి గుండ్లగూడెం-పెంబర్తి ల మధ్య రోడ్డు మరమ్మతులు చేపట్టలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో దూల సదానందం, గ్రామ శాఖ కార్యదర్శి చిత్తరి పార్వతమ్మ, ఈరగాని పుష్పమ్మ చెక్కిల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లిలో..



ఆలేరులో..

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని చౌటుప్పల్ ఎఎస్ఐ జానయ్య తెలిపారు. మంగళవారం 54వ జాతీయ భద్రత దినోత్సవం, మాసోత్సవంలో భాగంగా ఆయన జెండా ఊపి ప్రారంభించారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించేందుకు దివీస్ పరిశ్రమ ఉద్యోగులు చౌటుప్పల్ నుండి దివీస్ కంపెనీ వరకు మోటార్ సైకిళ్లతో ర్యాలీ నిర్వహించారు. ఏకరూప దుస్తులు, తలకు హెల్మెట్ ధరించి జాతీయ రహదారిపై వరుస క్రమంలో వాహనం నడుపుతూ ప్రజలను ఆకట్టు కున్నారు.ఈ కార్యక్ర మంలో ట్రాఫిక్ పోలీస్ అధికారులు, దివీస్ అధికారులు శివప్రసాద్, మహేశ్, రంగారావు, ప్రసాద్‌రెడ్డి, సీఎస్ఆర్ ఇన్‌చార్జి గోపి, ఉద్యోగులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం ప్రభుత్వం పరిష్కరించాలని ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య మంగళవారం శాసనసభలో ప్రస్తావించారు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా రేషన్ డీలర్లు అనేక మార్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉద్యమించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తొమ్మిది రకాల సరుకులు రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అందించేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కేవలం ఒక బియ్యం అందజేశారని చెప్పారు. ఉగాది నుండి ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తుందని చెప్పడం హర్షణీయమన్నారు. గడిచిన ఎన్నికల్లో రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 17200 మంది రేషన్ డీలర్లకు నెలసరి వేతనం రూ.5 వేల చొప్పున అందజేసి ఆదుకోవాలని సూచించారు. క్వింటాల్ బియ్యానికి రూ.300 చొప్పున కమీషన్ అందజేయాలని ప్రభుత్వానికి సూచించారు.

ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

ఉమ్మడి గ్రామాలుగా ఉండి నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీల్లో వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలని ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద కూలీలతో సమా వేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి గ్రామపంచాయతీలు గతంలో ఉన్న గ్రామాలు నూతనంగా గ్రామ పంచాయతీలుగా ఏర్పడినప్పటికీ ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించడం లేదన్నారు.వెంటనే నియమించి కూలీలందరికీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో నీడకు టెంట్, మంచినీటిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి కొమ్ము స్వామి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొడిగె యాదయ్య, కూలీలు రాపోలు సునీత, గోద నాగమణి, శ్యామల, సాలమ్మ దాసరి చంద్రకళ, కోనపురి కలమ్మ రాపోలు పోశయ్య, సప్పిడి నాగమ్మ, నారి పద్మ, రాపోలు మల్లయ్య, రాపోలు శంకరమ్మ పాల్గొన్నారు.



28న ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బీబీనగర్



బీబీనగర్ మండలంలో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28 న తహసీల్దార్ ఆఫీస్ ముందు నిర్వహించే ధర్నా లో రాజకీయాలకతీతంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు, ఈ మేరకు మంగళవారం స్థానిక బ్రాహ్మణపల్లి కూడలి వద్ద ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి ఓవల్ దాస్ సతీష్,నాయకులు ఆకుల రమేష్ ,గోలకొండ బాలరాజు, నోముల ఎల్లారెడ్డి, కృష్ణారావు, లింగాల బాలయ్య ,బానోత్ కుమార్ శ్రీను ,గణపతి, రంగులాల్ , తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంఈఓ ప్రభాకర్, ఎస్సై భాస్కర్‌రెడ్డి అన్నారు మంగళవారం మున్సిపల్ పట్టణ కేంద్రంలో బాలాజీ ఫంక్షన్‌హాల్ లిటిల్ ఫ్లవర్ పాఠశాల పదవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండి విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు.విద్యార్థులు సంస్కృత కార్యక్రమాలు పలువుర్ని ఆకర్షించాయి ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ లింగస్వామి ఉపాధ్యాయులు వశి,ధనలక్ష్మి, కుసుమంజలి, స్పందన, సంతోష, స్వప్న, మేఘమాల, పావని, సంధ్యారాణి,అనురాధ, అచిత.కీర్తన.వెన్నెల, అంజలి, అంజలి, భానుచంద్రిక, ఐశ్వర్య, రమ్య, ఉమా, దీపన పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌కు సన్మానం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను జిల్లా రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో మర్యాదగాపూర్వకంగా కలిసి, ఆయన్ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదాద్రి జిల్లా రేషన్ డీలర్ అధ్యక్షులు ఎలగల రాజన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకరన్న ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.అసెంబ్లీలో రేషన్‌డీలర్ల గురించి మాట్లాడినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మొగలిపాక రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు మన్య యాదగిరి, భువనగిరి మండల అధ్యక్షులు గంగాదేవి మహేష్, తుర్కపల్లి మండల అధ్యక్షులు, మోత్కూర్ మండల అధ్యక్షులు, ఆత్మకూర్ మండల అధ్యక్షుడు, రామన్నపేట మండల అధ్యక్షులు, గుండాల మండల అధ్యక్షు, ఆలేరు మండల అధ్యక్షులు, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు వివిధ మండలాల నుండి రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

35 క్వింటాళ్ల రేషన్ బియ్యం, ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



నవతెలంగాణ-మునగాల

మండల పరిధిలోని మొద్దుల చెర్వు స్టేజీ వద్ద 65వ జాతీయ రహదారిపై మంగళవారం లారీలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుబడినట్టు ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ తెలిపారు. కోదాడ నుండి హైదరాబాద్ బాద్ వైపు వెళ్ళుతున్న అశోక్ లీలాండ్ లారీని ఆపి సోదా చేయకగా అందులో 35 క్వింటాల రైస్ బియ్యం దొరికి నట్లు తెలిపారు. బియ్యం సంబందించిన వివరాలను డ్రైవర్ మహి పాల్‌ను ప్రశ్నించగా కోదాడ మ డలం తమ్మరబండపాలెం గ్రామానికి చెందిన రాయపూడి జానకీ రాములు వని చెప్పారు. ఈ బియ్యాన్ని సిద్ధిపేట టౌన్‌లో సంజయ్ అనే వ్యక్తికి చేరవేస్తున్నట్లు తెలిపారు. బియ్యం స్వాధీనం చేసుకొని కేసునమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బాద్యులైన వారిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు .

ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలి: కలెక్టర్



నవతెలంగాణ-ఆత్మకూరుఎం

పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన మండలంలోని తిమ్మాపురం గ్రామంలోని లబ్ధిదారులు త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. మంగళవారంమండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ హనుమంతరావు సందర్శించి, కార్యాలయాన్ని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులు మండలంలోని ఎక్కడి నుంచి అయినా ఇసుకను తీసుకోవచ్చున్నారు.గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఇసుకను అక్రమంగా డంపింగ్ చేసి వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారు సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లావణ్య,డీటీ సఫియోద్దీన్, ఆర్ఐలు మల్లికార్జున్, వెంకటేశ్వర్లు ఎంపీఓ పద్మావతి పాల్గొన్నారు.

నిర్బంధాలతో ఆశాల ఉద్యమాన్ని ఆపలేరు

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ



నవతెలంగాణ -పెద్దవూర

ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా అక్రమ అరెస్టులతో నిర్బంధంతో ఉద్యమాలను ఆపాలనుకుంటే పాలకులు చరిత్ర హీనులుగా మిగులుతారని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆశా వర్కర్ల చలో హైదరాబాద్ సందర్భంగా అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం పెద్దవూర మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచిమండల కేంద్రం లోని నాగార్జున సాగర్, హైదరాబాద్ జాతీయ రహదారి పై నిరసన ర్యాలీనిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రశ్నించే హక్కుని కాలరాసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నడుచుకుంటుందని విమర్శించారు. ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకునే రేవంత్ సర్కార్ సమస్యలు పరిష్కరించకుండా పోరాటాలు చేయకుండా ఉక్కు పాదం మోపుతున్నారని అన్నారు.వెంటనే బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు కనీస వేతనం రూ.18,000 ఫిక్స్ వేతనంగా నిర్ణయించాలని, ప్రమాద బీమా, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ కె బషీర్, ఆశ యూనియన్ జిల్లా నాయకురాలు జంపాల వెంకటమ్మ, కెవిపిఎస్ జిల్లా నాయకులు దంతాల నాగర్జున,దొరపల్లి మల్లయ్య,ఆశా నాయకులు జయమ్మ, సత్తమ్మ పాల్గొన్నారు.

నాంపల్లి: సోమవారం ఆశా వర్కర్ల చలో హైదరాబాద్ కార్యక్రమం సందర్భంగా శాంతియుతంగా ధర్నాకు వెలుతున్న ఆశా వర్కర్లను ముందస్తు అరెస్టు చేయడం, హైదరాబాద్ కు వెళ్లిన ఆశా వర్కర్లపై మహిళలు అని చూడకుండా ధర్నాకు పోకుండా అడ్డుకొని వారిపై పోలీసుల చేసిన దాడిని ఖండిస్తూ మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నల్ల బ్యానర్‌తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు రామావత్ కవిత మాట్లాడుతూ ఆశ వర్కర్ల పట్ల రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మొండి వైఖరిని విడనాడాలని ఫిక్స్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకురాలు జిల్లా కమిటీ సభ్యులు కోరే లలిత, సిద్ర మమత, కవిత, సునీత, యాదమ్మ, నీలిమ, యశోద, లక్ష్మమ్మ, సైదమ్మ, అరుణ, పద్మ, అండాలు, విజయలక్ష్మి, రజిత, అంజమ్మ, అనిత, ధనలక్ష్మి, కౌసల్య, నాగమణి, రేణుక, శంకరమ్మ రాధిక, తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చలో హైదరాబాద్ , కమిషనర్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా ఆశా కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం పట్ల మండల కేంద్రంలో మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూమండల కార్యదర్శి బైరం దయానంద్ , ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మల్లీశ్వరి లు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసినంత మాత్రాన ఉద్యమం ఆగదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ దామరచర్ల ఉపాధ్యక్షులు ఎస్ కే సుభాన్ గారు భవన నిర్మాణ సంఘం మండల నాయకులు పి విజయ్ గారు అదే విధంగా ఆశా కార్యకర్తలు మండల కమిటీ సభ్యులు జిల్లా కమిటీ నాయకులు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

- జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల బ్లాక్ స్పాట్స్‌లను పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహ



నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యత అని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. మంగళవారం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల బ్లాక్ స్పాట్స్‌లను పరిశీలించారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, నిత్యం ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో లోపాలను గుర్తించి సవరించాలని అధికారులను ఆదేశించారు. ఎన్ఫోర్స్మెంట్ నిర్వహిస్తూ నిబంధనలను అతిక్రమిస్తే, వాహనదారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేవలం మానవ తప్పిదాలు, నిర్లక్ష్యం, అజాగ్రత్తవల్లనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, చాలామంది రోడ్డు ప్రమాదాల బారిన పడి అర్ధాంతరంగా చనిపోతున్నారని అన్నారు. జాతీయ రహదారి వెంట ఉండే గ్రామాల ప్రజలు, వ్యవసాయ పనులకు వెళ్ళేవారు జాగ్రత్తగా వెళ్ళాలని సూచించారు. మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు, బైక్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు, ప్యాసింజర్ వాహనాలపై పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం, అధిక లోడుతో వాహనాలు నడపడం ప్రమాదకరం అన్నారు. రహదారులపై వాహనాలను ఎక్కడపడితే అక్కడ అనాతరైజ్డ్ పార్కింగ్ చేస్తే అలాంటి వాహనాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు. అధిక లోడ్ వల్ల వాహనాలు అదుపు తప్పి డ్రైవర్ సరైన పద్దతిలో వాహనాన్ని నడపడం ఇబ్బంది అవుతుందన్నారు. జిల్లాలో ఎన్ఫోర్స్మెంట్ పెంచి పోలీస్ శాఖ నిత్యం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ నిభంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమాలు, కేసులు నమోదు చేస్తున్నామన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నారనీ అన్నారు. వాహనదారులు కూడా బాధ్యతగా ఉంటూ నిభంధనలు పాటించాలని అన్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్లనే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు అని సూచించారు. రోడ్డు భద్రతా ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని నియమ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని కోరారు.రాంగ్ పార్కింగ్ , రాంగ్ రూట్ ప్రయాణం చేయవద్దనీ, ట్రిపుల్ రైడింగ్, బైక్ రేసింగ్ చేయవద్దన్నారు. అజాగ్రత్తతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై కుటుంబాలకు దుఃఖం మిగల్చవద్దు అని, తల్లిదండ్రులకు గర్భశోకం పెట్టవద్దన్నారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని అన్నారు.ఎస్పి గారి వెంట సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్సై బాలు నాయక్ సిబ్బంది ఉన్నారు.

యువత బెట్టింగ్ జోలికి వెళ్లొద్దు

- కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకటరాజారెడ్డి



నవతెలంగాణ-రామన్నపేట

యువత, విద్యార్థులు ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల జోలికి వెళ్ళొద్దని కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకటరాజారెడ్డి సూచించారు. మంగళవారం మండలకేంద్రంలో ఆయన విలేకరఏలతో మాట్లాడుతూ బెట్టింగులకు అలవాటు పడి యువకులు అప్పుల పాలై జీవితాలు నాశనం చేసుకొని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారన్నారు.ఇది అత్యంత బాధాకరమని తెలిపారు. అక్రమ బెట్టింగ్ యాప్‌లో బెట్టింగ్‌కు పాల్పడి ఆన్లైన్ గేమ్స్ ఆడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత విద్యార్థులు బెట్టింగ్ యాప్స్‌కు బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా పెట్టి తప్పుడు మార్గంలో పయనించకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.ఉన్నతమైన విద్యలు చదివించి ఉద్యోగాలలో స్థిరపడతారని ఆశతో తల్లిదండ్రులు ఉన్నారని, వారి ఆశలను నిరాశ చేయొద్దన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మోతె

రైతులు యాసంగి వరి కోతలు కోయడానికి సిద్ధమయ్యారని గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తాసిల్దార్ శ్రీకాంత్ అన్నారు మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో కొనుగోలు కేంద్రాల గురించి సమావేశం ఏర్పాటు చేసి అధికారులకు సలహాలు సూచనలు ఇచ్చారు ఈ సమావేశంలో ఎంపీడీవో ఆంజనేయులు వ్యవసాయ అధికారి అరుణ ఏపిఎం వెంకయ్య సీఈఓ లు అనంతరెడ్డి ఉపేందర్ ఎఈఓ పాల్గొన్నారు

సబ్సిడీపై డ్రోన్ పరికరానికి అనుమతి

నవతెలంగాణ-మునగాల

మండలానికి వ్యవసాయంలో ఉ పయోగించే ఒక డ్రోన్ పరికరాన్ని 5 లక్షల సబ్సిడీ తో మహిళా గ్రూ ప్ రైతులకు అందించడానికి అను మతి లభించిందని మండల వ్యవ సాయ అధికారి బుంగ రాజు తెలి పారు. ఒకే గ్రామానికి చెందిన 5 గురు లేదా అంతకంటే ఎక్కువ మహిళా రైతులు ఒక గ్రూపుగా ఏ ర్పడి బ్యాంకు నుండి లోన్ తీసు కోవడం ద్వారా 5 లక్షల సబ్సిడీ తో డ్రోన్ పరికరాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ మహిళా గ్రూపులో కచ్చితంగా డిగ్రీ పూర్తి అయిన ఒ క మహిళ ఉండి ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు మండల వ్య వసాయ అధికారి కార్యాలయం లో సంప్రదించాలని కోరారు.

తారమ్మ మృతికి సంతాపం

నవ తెలంగాణ నకిరేకల్

నకిరేకల్ మాజీ వార్డు సభ్యురాలు సకినాల తారమ్మ అనారోగ్యంతో మృతి చెందారు మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సకినాల రవికుమార్, గుండెగోని రమేష్ గౌడ్, సైదులు, జానారెడ్డి, వంటేపాక నక్షత్, చెనగాని నాగరాజు, రాజశేఖర్, ప్రశాంత్, సుకుమార్, రవితేజ, మురళి, అనిల్, సంపత్ పాల్గొన్నారు.

ప్రసన్న రాజ్ సంతాపం

మాజీ వార్డు సభ్యురాలు తారమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎల్లపురెడ్డి సైదిరెడ్డి, నాయకులు చెరుకు వెంకటాద్రి తదితరులు ఉన్నారు.

ఘనంగా సామూహిక జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ రిటైర్డ్ ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలు మంగళవారం పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దైద సుందరయ్య ఫౌండేషన్ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వంటల రామలింగం, నిర్మాణ కమిటీ అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం జిల్లా కార్యదర్శి బాధిని లింగయ్య గౌడ్, రిటైర్డ్ ఎఈఓ రవీందర్, సంఘం ప్రధాన కార్యదర్శి చిత్తలూరు సోమయ్య, కోశాధికారి శివకోటి ఆంజనేయులు, సహాయ కార్యదర్శి బిక్షం రెడ్డి, ప్రతినిధులు పోతుల వెంకటనారాయణ, దేవులపల్లి నరసింహ, కృష్ణమూర్తి, బత్తుల యాదగిరి రెడ్డి, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అవేర్నెస్ ప్రోగ్రాం ఆన్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్స్

నవతెలంగాణ-నార్కట్ పల్లి

స్వయం ఉపాధి అవకాశాల పైన అవగాహన సదస్సును ఎంజీ యూనివర్సిటీలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ మద్దిలేటి మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగాల ప్రయత్నాలు చేయడంతో పాటు తమ కాళ్ళ పైన తాము నిలబడడానికి కావలసిన ఉపాధి అవకాశాలను కూడా పొందితే జీవితంలో వారు త్వరితగతిన పురోగతి సాధించడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన ఎం ఎస్ ఎం ఈ సంస్థ అధ్యాపకులు జై కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం యువతకు అందిస్తున్న వివిధ ఉపాధి అవకాశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ ప్రియ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రేమ్ సాగర్ , ఆర్ట్స్ కళాశాల ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆనంద్ వివిధ శాఖల అధ్యాపకులు హాజరయ్యారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో తుర్కపల్లి, సూరారం, బాచుప్పల గ్రామాలు



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల్ల పెంటయ్య
- గ్రామాల్లో పలు సమస్యలపై అధ్యయనం



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని తుర్కపల్లి, బాచుప్పల సూరారం గ్రామాలు అభివృద్ధిలోకి ఆమడ దూరంలో ఉన్నాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు, పాదయాత్ర బృందం సారధి జల్లెల్ల పెంటయ్య విమర్శించారు. మండలంలోని 24 గ్రామాలలో నిర్వహిస్తున్న ఆ పార్టీ ప్రజా చైతన్య పాదయాత్ర మంగళవారం సూరారం, బాచుప్పల, తుర్కపల్లి, పల్లివాడ గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన సభల్లో ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి, సూరారం, బాచుప్పల గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రానికి దూరంగా ఉండబడిన గ్రామాలైన తుర్కపల్లి సూరారం బాచుప్పల గ్రామాల్లో సమస్యలు తీవ్రంగా వేధిస్తున్నాయని. పాఠశాలల్లో టీచర్లు ఇతర ప్రభుత్వ సిబ్బంది రవాణా సౌకర్యం లేక రావడానికి ఇబ్బంది పడుతున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు గుంతలమయంగా మారడంతో ప్రయాణాలు నరకయాతనగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బస్సులు రాక విద్యార్థులు మండల కేంద్రానికి వచ్చి చదువుకోలేక విద్యను మధ్యలోనే మానేస్తున్నారన్నారు. తుర్కపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ దశలోనే ఆగిపోయిందని ఆయన తెలిపారు. సూరారం గ్రామంలో పశువుల ఆసుపత్రి నిర్మించి సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ అసంపూర్తిగానే ఉందని విమర్శించారు.మూసీ కాల్వ ఇండ్ల సమీపంలో ఉండడంతో అధిక వర్షాలు వచ్చినప్పుడు నీరు ఇండ్లలోకి వస్తుండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అమ్మనబోలు నుండి సూరారం రహదారిలో కల్వర్టు లేక అధిక వర్షాలు వచ్చినప్పుడు రోడ్డు దాటలేకపోతున్నారు. ఉప్పు చెరువు దగ్గర రోడ్డుకు ఉన్న భద్రతగా గైడ్వాల్ కూలి ప్రమాదంగా మారిందన్నారు. గ్రామాల ప్రత్యేక అధికారులు కనీసం గ్రామ వైపు చూసే పరిస్థితి లేదని, సమస్యలపై కేంద్రీకరించేవారు లేరని, ఉపాధి కూలీకి పోతే రోజుకు 100 కూడా పడడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం సభ్యులు, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు, గన్నేబోయిన విజయభాస్కర్, వేముల సైదులు, బోడిగే రజిత, గొరిగే సోములు, మేడి గణేష్, కొమ్ము అంజమ్మ, శానగొండ రాము, పాదయాత్ర సమన్వయకర్తలు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య, కల్లూరి నగేష్, తొలుపునూరి శ్రీనివాస్, అవగంటి రవీందర్, మెట్టు శ్రవణ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివకుమార్, ఈర్లపల్లి ముత్యాలు, గాదె నరేందర్, మునికుంట్ల లెనిన్, పుట్టల ఉదయ్ కుమార్, ఇతరులు పాల్గొన్నారు.

శ్రీ చాంపులాల్ జాతర దుకాణాల వేలం

నవతెలంగాణ-చివ్వెంల

మండల పరిధిలోని పులితండాలో గల శ్రీ చాంపులాల్ జాతర ఏప్రిల్ 10, 11 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో మంగళవారం దుకాణాల వేలానికి బహిరంగ వేలం నిర్వహించారు. రెండు రోజుల పాటు కొబ్బరికాయలు విక్రయించేందుకు జాన్‌పహాడ్ గ్రామానికి చెందిన బానోత్ సురేష్ రూ.31వేలకు దక్కించుకున్నారు. తలనీలాల సేకరణ హక్కును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరుకు చెందిన జగన్నాధం కాటయ్య రూ.28 వేలకు దక్కించుకున్నారు. వరి పేలాలు (బొంగులు), మిఠాయిలు విక్రయించేందుకు సరైన ధర రాకపోవడంతో ఈనెల 28న మరోసారి వేలం నిర్వహించనున్నామని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ రాజశేఖర్ రావు, ఎంపీవో దయాకర్, పంచాయతీ కార్యదర్శులు స్రవంతి, గ్రీష్మ, అరవింద్, విక్రమ్, సైదులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ -చండూరు

ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాము చదులమ్మ చెట్టు నీడలో అంటూ చండూరు జెడ్‌పిహెచ్ఎస్ హై స్కూల్ బ్యాచ్ 1974-1975 పదోవతరగతి విద్యార్థులు హైదరాబాదులో అపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 50 సంవత్సరాల అనంతరం ఈ వేదిక ద్వారా వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులందురు ఏకమై తమ చిన్ననాటి జ్ఞాపకాలతో ఆటపాటలతో సందడి సందడిగా ఆడిపాడారు. సుమారు 100 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాలుపంచుకొని ప్రస్తుతం వివిధ రంగాలలో రాణిస్తున్నారు. ఈ వేదికపై తమ మిత్రులకు ఎవరెవరు ఏయే రంగాలలో కొనసాగుతున్నారో తెలుపుకుంటూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పాఠశాలలో చిన్ననాడు చదువుకున్న జ్ఞాపకాలను నెమరు వేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి నలగొండ గద్దర్ ప్రజా గాయకుడు కాసాల నర్సిరెడ్డి, చీఫ్ గెస్ట్ గా మాజీ గురువు పాంపాటి మధుసూదన్ హాజరై వారితో గడిపారు.ఈ కార్యక్రమంలో గుర్రం బిక్షమయ్య , ఇడికూడ రామచంద్రం , తోట రంగయ్య, పున్న వెంకటేశం, గోన రామారావు, విష్ణువర్ధన్ , బాబురావు , చెరుపల్లి మార్కండేయ, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వర్గ విస్తరణలో బంజారాలకు అవకాశం కల్పించాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్రంలో విస్తరించనున్న మంత్రి వర్గ విస్తరణలో బంజారాలకు అవకాశం కల్పించాలని బంజారా సంఘం, బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జనాభాలో బంజారాల 10% వున్నారని చెప్పారు.ఒక్క శాతం కూడా లేని గిరిజనుల్లోని ఇతర కులాల వారికి అవకాశం కల్పించి 10% వున్న బంజరాలను విస్మరించడం తగదన్నారు.రాష్ట్రంలో 38 లక్షల మంది బంజారాలు వున్నారని వారి ప్రాతినిధ్యం కోసం అధికార పార్టీలో వున్న సీనియర్లకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని కోరారు.ముఖ్యంగా దేవరకొండ ఎంఎల్ఏ నేనవత్ బాలు నాయక్,డోర్నకల్ ఎంఎల్ఏ,ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్,సీనియర్ ఎంఎల్ఏలు నెహ్రూ నాయక్, ఎంఎల్సి కేతావత్ శంకర్ నాయక్ లలో ఒకరికి మంత్రి వర్గ కూర్పులో స్థానం కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో బంజారా సంఘం,ఉద్యోగుల సంఘం నాయకులు మాన్య నాయక్, మాత్య నాయక్ సీతారాం నాయక్ నాని నాయక్ ఉషా, లాలునాయక్, బాలునాయక్, మక్లా నాయక్, సైదానాయక్, జామ్లా నాయక్,రమేష్ నాయక్,లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు

మహిళా రైతులకు వ్యవసాయ పనిముట్లు

నవతెలంగాణ-మర్రిగూడ

వ్యవసాయ యాంత్రికరణ లో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంకు ప్రభుత్వం వ్యవసాయ భూమి కలిగిన మహిళ రైతులకు వ్యవసాయ యాంత్రకరణ పై ఉప-మిషన్ ద్వారా 50శాతం రాయితీతో వ్యవసాయ పనిముట్లను అందజేస్తున్నట్లు మండలంలోని ఆసక్తి గల మహిళ రైతులు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారుల వద్ద ఈనెల 28 లోపు దరఖాస్తు చేసుకోవలసిందిగా మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.సాహస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మండల పరిధిలో 4 లక్షల 41 వేల రూపాయలతో (25) యూనిట్లను అందించనున్నారని తెలిపారు. యూనిట్ల వివరాలు:బ్యాటరీ స్ప్రేయర్లు 7,తైవాన్ స్ప్రేయర్లు 7,రోటో వీటర్లు 5, ట్రాక్టర్ సంబంధిత పనిముట్లు (కల్టివేటర్, ఎంబీ ప్లవ్, కేజీవీల్ లు)- 05,సీడ్ కమ్ ఫెర్టిలైజార్ డ్రిల్ - 1.దరఖాస్తుకు కావలసిన పత్రాలు:దరఖాస్తు ఫారం,భూమి పాస్ బుక్,ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంట్ బుక్,రెండు పాస్ ఫోటోలు,ట్రాక్టర్ ఆర్ సీ (ట్రాక్టర్ సంబంధిత పనిముట్లకు మాత్రమే)మిగతా పనిముట్లకు అవసరం లేదని పేర్కొన్నారు.

అధికారులతో సమీక్షా సమావేశం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్ బక్క శ్రీనివాసులు మండలంలోని పలూ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవికాలం దృష్ట్యా మండలంలో తాగునీరు,విద్యుత్ సమస్యలు రాకుండా సంబంధిత అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.భూగర్భ జలాలు అడుగంటడంతో మండలంలోని కొన్ని గ్రామాలలో పంటలు ఎండిపోతున్నాయని వీటిపై వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ సమావేశంలో ఎంపీడీవో మున్నయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు,ఎస్సై ఎం.కృష్ణారెడ్డి,ఏవో సాహస్,తదితరులు పాల్గొన్నారు.

పూజర్ల శంభయ్యకు సన్మానం

నవతెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా మూడవసారి ఎన్నికైన పూజర్ల శంభయ్య ను తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, నకిరేకల్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించాలని కొనియాడారు. నకిరేకల్ లో తెలంగాణ ఉద్యమాన్ని ఉగ్రూతలూగించడంలో ముందున్నాడన్నారు. ఆయన బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు మండలంలోని ఆయా గ్రామాలకు సంబంధించిన 47 కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు తాసిల్దార్ బక్క శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.లబ్దిదారులు సకాలంలో హాజరై చెక్కులను తీసుకోవాలని పేర్కొన్నారు.చెక్కుల వివరాలు:అజ్జాలపురం (1),బట్లపల్లి (2),దామెర భీమనపల్లి (7),ఇందుర్తి (1),కుదాబక్షపల్లి (5), కొండూరు (1), లెంకలపల్లి (3), మర్రిగూడ (2),కొట్టాల (1),రాంరెడ్డి పల్లి (5), సరంపేట (1),శివన్నగూడ(5), తమ్మడపల్లి (2), వట్టిపల్లి(8),వెంకె పల్లి (1), ఎరగండ్లపల్లి (2).

వీవోఏల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ - నాంపల్లి

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐకేపీ వీవోఏలు హైదరాబాద్‌లో చేయనున్న ధర్నాకు వెళ్లనివ్వకుండా మంగళవారం ఉదయం పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్టు అయిన వారిలో వీవోఏల సంఘం మండలం అధ్యక్షురాలు ఎస్.కె. సైదా బేగం, కార్యదర్శి ఎస్.కె. ఫర్హానా, సంతోష, దీప, కళమ్మ, అలివేలు, రోజరాణి పాల్గొన్నారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, సూర్యాపేట వారి సమక్షంలో
I.A No. 335 of 2022
IN
O.S No. 47 of 2018

Between:
Mohammad Khaleel, Mentally retarded person, represented by his wife Mohammad Mumtaj Begum
...Petitioner/Plaintiff
AND
Moola Shankuthala and others
...Respondents/Respondents

To,
1. మూలా రవీందర్ రెడ్డి, తండ్రి: అనంత రెడ్డి, వయస్సు 60సంవత్సరములు, వృత్తి:వ్యాపారం.
2. కోదూరు సరళ @ నిర్మల, భర్త: నరేందర్ రెడ్డి, వయస్సు:50 సంవత్సరములు, వృత్తి: గృహిణి ఇద్దరి నివాసం: తిరుమలగిరి గ్రామం మరియు మండలం, సూర్యాపేట జిల్లా

...Respondents No.7 and 8

పై పిటిషనర్ మిమ్ములను మరికొందరిని మీ తల్లి గారి వారసులుగా తెలుపుతూ మిమ్ములను పై కేసులో పార్టీలుగా చేయుటకు పై పిటిషను ను పై గౌరవ కోర్టులో దాఖలు చేసినారు. మీకు పలుమార్లు నోటీసులు పంపినప్పటికీ అవి అందక తిరిగి వచ్చుచున్నవి. కావున పై గౌరవ కోర్టు వారు మీ హాజరు కొరకు పై పిటిషన్ **ది.21.04.2025** న వాయిదా వేసినారు. కావున ఆ తేది న ఉదయం. 10.30 ని॥లకు మీరు స్వయంగా కానీ లేక న్యాయవాది ద్వారా కానీ పై గౌరవ కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియజేసుకోగలరు. లేని యెడల పై పిటిషన్ ను గౌరవ కోర్టు వారు మీ పరోక్షంలో చట్టప్రకారం తీర్పు చేయగలరు.

(గౌరవ కోర్టు వారి అనుమతితో)

ఇట్లు
ఎ. పాపారావు
అడ్వకేట్, సూర్యాపేట
సెల్: 9848719828

మహారాజశ్రీ I- అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్ట్, సూర్యాపేట వారి సమక్షంలో
A.S No.30 of 2024

Between:
సన్నాయిల మురళీధర్
...అప్పిలెంట్
మరియు
రావుల అచ్చయ్య మరియు ఇతరులు
...రెస్పాండెంట్స్

To,
1. రావుల అంతయ్య, S/o. కోటయ్య, వయస్సు: 74 సంవత్సరములు
2. మంత్రి అంతమ్మ, W/o. రాములు, వయస్సు: 61 సంవత్సరములు
3. సారగండ్ల యల్లమ్మ, W/o. రాములు, వయస్సు: 56 సంవత్సరములు
4. పిట్టల మంగమ్మ, W/o. లింగయ్య, వయస్సు: 49 సంవత్సరములు
5. రావుల రాములు, S/o. గంగయ్య, వయస్సు: 46 సంవత్సరములు
6. రావుల కోటయ్య, S/o. కోటయ్య, వయస్సు:40 సంవత్సరములు
7. మారిపెద్ది కోటమ్మ, W/o. కోటయ్య, వయస్సు:42 సం॥రాలు అందరి నివాసం ఖమ్మం, ప్రస్తుతం వారి నివాసం సూర్యాపేట పట్టణం
8.పోలేబోయిన రేణుక, W/o. నాగేశ్వర్ రావు, వయస్సు:66 సం॥రాలు, వృత్తి:గృహిణి, సూర్యాపేట పట్టణం
9. కక్కిరేణి నాగయ్య తాళ్ళగడ్డ, సూర్యాపేట పట్టణం
10.రావుల రామయ్య S/o. లేట్ అచ్చయ్య, వయస్సు:48 సం॥రాలు.వృత్తి:వ్యాపారం, R/o .H.No.12-99, జనగాం క్రాస్ రోడ్స్ సూర్యాపేట పట్టణం మరియు జిల్లా.
11. కోలా నాగమణి @ కోదాటి నాగమణి, W/o. వీరభద్రం, వయస్సు: 40సం॥రాలు, వృత్తి: గృహిణి, R/o. H.No. 2-6-98/8/1/2, సీతారామపురం బజార్ సూర్యాపేట పట్టణం మరియు జిల్లా.

...Respondents No. 3 to 5,7 to 11, 13, 19 and 20

పై అప్పిలెంట్ మీ పై మరియు మరి కొందరిపై పై అప్పీలును పై గౌరవ కోర్టులో దాఖలు చేసినారు. పై అప్పీలులో మీకు పలు మార్లు నోటీసులు పంపినా నోటీసులు పంపినా అవి అందక తిరిగి వచ్చుచున్నవి కావున పై అప్పీలు **ది:03.04.2025** తేదికి కోర్టు వారు వాయిదా వేసినారు. కావున ఆ తేదిన ఉదయం 10.30 ని॥లకు వారు స్వయంగా కానీ లేక న్యాయవాది ద్వారా కానీ పై గౌరవ కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియజేసుకోగలరు. లేని యెడల పై కేసు ను గౌరవ కోర్టు వారు మీ పరోక్షంలో చట్టప్రకారం తీర్పు చేయగలరు.

(గౌరవ కోర్టు వారి అనుమతితో)

ఇట్లు
వి.వెంకటేశ్వర్ రావు,
రాధా కృష్ణ పత్తిపాక,
అప్పిలెంట్ తరపు న్యాయవాదులు.
సూర్యాపేట, సెల్:9848202964

5

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట

యాదాద్రిభువనగిరి

బుధవారం | మార్చి 26, 2025 | www.navatelangana.com

అయిల్ ఫామ్ సాగుపై అవగాహన



నవ తెలంగాణ -క్లాక్ టవర్

నల్గొండ మండలం దండంపల్లి గ్రామంలోగాదె శ్రీధర్ రెడ్డి పామాయిల్ తోటలో రేగట్టే గురువారెడ్డి అధ్యక్షతన నల్గొండ జిల్లా పామాయిల్ ఫార్మర్స్ సొసైటీ ఆధ్వర్యంలో అవగహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా ఆర్టికల్చర్ మేనేజర్ అనంత రెడ్డి మాట్లాడారు. పామ్ ఆయిల్ సాగు చేసే విధానం, వాతావరణ అనుకూలనాలు, ఎకరానికి 57 మొక్కలు నాటే విధానం, బిందు సేద్యం, సహజ ఎరువులు ,రసాయనాలు పిచ్చి కారి చేసే విధానం తగిన జాగ్రత్తలు రైతులకు ఉండే సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పామ్ ఆయిల్ ఫార్మర్స్ సొసైటీ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి గురూజీ, గాదె శ్రీధర్ రెడ్డి, పతంజలి నుండి నరేందర్, డ్రిప్ నుండి సుబ్బారావు, వెంకట్ రెడ్డి, రామ్ చందర్ రెడ్డి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పేద ముస్లిములకు రంజాన్ తోఫా అందజేత

నవతెలంగాణ-సూర్యాపేట

రంజాన్ పర్వదినం సందర్భంగా పట్టణంలోని పదిమంది నిరుపేద ముస్లిం లకు ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి, సామాజిక సేవాతత్పరులు చల్లా లక్ష్మికాంత్ ఆధ్వర్యంలో మంగళవారం రంజాన్ తోఫా అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మికాంత్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు తనవంతు సహాయంగా రంజాన్ తోఫా (నిత్యావసర వస్తువులు) ఇస్తున్నట్లు తెలిపారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్, తెరటపల్లి సతీష్, జానకిరాములు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేటలో.. అన్ని ప్రమాదకర మూలమలుపులే

- కనిపించని హెచ్చరిక బోర్డులు
- అధ్వానంగా మారిన అమ్మనబోలు, కక్కిరేణి రోడ్లు

నవతెలంగాణ-రామన్నపేట



ఇంటి నుండి మనిషి బయటికి వెళ్తే.. తిరిగి ఇంటికి క్షేమంగా వస్తాదన్న నమ్మకం లేని రోడ్లు అయిపోయాయి. ఏ ఊరికైనా రోడ్లే అందం... ఉపాధి మార్గం. రోడ్లను సకాలంలో వేయడంలో ప్రభుత్వ వైఫల్యం ఉంటే వాటిని కాపాడుకోవడంలో ప్రజలు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారనడంలో సందేహం లేదు.

రామన్నపేట మండల కేంద్రం నుండి వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్లన్ని ప్రమాదకరమైన మూల మలుపులతో ఉన్నాయి. ఆ రోడ్లపై కొత్త వారు ప్రయాణిస్తే ప్రమాదం బారిన పడకుండా ఉండరని చెప్పవచ్చు. మండలకేంద్రం నుంచి లక్ష్మాపురం గ్రామం వరకు 19 మూలమలుపులు ఉండగా అందులో 11 మూలమలుపులు అత్యంత ప్రమాదకరమైనవి అని చెప్పవచ్చు. మండల కేంద్రం నుంచి కుంకుడుపాముల గ్రామం వరకు 26 మూలమలుపులు ఉండగా 12 మూలమలుపులు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయి. రామన్నపేట నుండి కక్కిరేణి గ్రామం వరకు 9 మూలమలుపులు ఉండగా నాలుగు మూలమలుపులు అత్యంత ప్రమాదకరమైనవిగా ఉన్నాయి.



రామన్నపేట నుండి సర్నేనిగూడెం వరకు 9 మూలమలుపులు ఉండగా నాలుగు అత్యంత ప్రమాదకరమైన మూలమలుకులు కనిపి స్తాయి. ఈ మూలమలుపులలో ఏదో ఒక మూలమలుపు వద్ద సగటున రెండు రోజులకొక చిన్నదో, పెద్దదో ప్రమాదం జరుగుతూనే ఉందని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. దీనికి తోడు అమ్మనబోలు, కక్కిరేణి రోడ్లు గుంతలమయంగా మారి అధ్వానస్థితికి చేరాయి.ఈ రోడ్లలో వాహనదారుడు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఉందని వాహనదారులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ఏ ఒక్క మూలమలుపు వద్ద ఒక్క హెచ్చరిక బోర్డు కూడా కనిపిస్తే అంత ఒట్టని అంటున్నారు ప్రయాణికులు. జనంపల్లి, ఇస్కిల్ల గ్రామాలలోని రోడ్డు చెరువు కట్ట పైనుండి ఉండడం వల్ల వాహన దారుడు ఏమాత్రం ఆదమరిచిన ప్రమాదం కొని తెచ్చుకున్నట్లు లేనని చెప్పకతప్పదు. రోడ్లు వెడల్పు అయ్యేనాడయ్యే అప్పటివరకు ఆ శాఖ అధికారులు మూలమలుపులు సరిచేసి, గుంతలు పూడ్చి, హెచ్చరిక బోర్డులు పెట్టాలని ఆయా గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.



మండలంలో కరువుతో పంటలు ఎండుతున్నాయి

ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం
పాదయాత్ర బృందం సభ్యులు, గన్నేబోయిన విజయభాస్కర్





నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలో భూగర్భ జలాలు అడుగంటి కరువు ఛాయలు తాండవిస్తున్నాయని, మరోవైపు చేతికి వచ్చిన పంటలు కూడా ఎండిపోతుండడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పాదయాత్ర బృందం సభ్యులు, రైసంగ మండల అధ్యక్షులు గన్నేబోయిన విజయభాస్కర్ అన్నారు. రామన్నపేట మండల సమగ్ర అభివృద్ధి కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా చైతన్య పాదయాత్ర మంగళవారం మండలంలోని బాచుప్పల, సూరారం, పల్లివాడ, మునిపంపుల గ్రామాలలో మూడోరోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మారెడ్డి పల్లి, పిల్లాయిపల్లి కాల్వల ద్వారా మండలంలోని పలు గ్రామాల చెరువులు నింపకపోవడం మూలంగా భూగర్భ జలాలు అడుగంటాయన్నారు.మండలంలో



అనేక గ్రామాలలో వరి పొలాలు వేసి ఇప్పుడు ఎండిపోవాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యమైనని విమర్శించారు. ఆసిఫ్ నగర్ పరివాహక ఆధారంగా వరి పంట వేస్తె పోట్టకొచ్చే సమయంలో నీరు రాక రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వెంటనే ఆసిఫ్ నగర్ కాల్వ ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. వ్యవసాయ అధికారుల ముందు చూపు లేకపోవడం వలన వల్లనే కరువు ఏర్పడిందని ప్రభుత్వం తక్షణమే ఎండిపోయిన రైతుల ఎకరానికి 30 వేల రూపాయలు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. రైతు సమస్యలపై ఈ నెల 28న తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించే ముట్టడికి రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మహాలక్ష్మి పథకాన్ని సత్వరమే అమలు చేయాలి
పాదయాత్ర బృందం సభ్యురాలు బొడిగె రజిత

కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన మాదిరిగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500 అందివ్వాలని పాదయాత్ర బృందం సభ్యురాలు బొడిగ రజిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాల్లో అనేకమంది మహిళలు ప్రజా చైతన్య పాదయాత్రకు తమ సమస్యల విన్నవిస్తున్నారని, పెరిగిన ధరలతో ఇల్లు గడవడం కష్టమవుతుందని, ఉపాధి పనికి పోతే రోజుకు వంద రూపాయలు కూడా పడడం లేదని వాపోయారు. ఆత్మీయ భరోసా





12 వేల రూపాయలను వెంటనే అమలు చేసి మహిళలకు వడ్డీ రుణాలు అందివ్వాలని కోరారు. పాదయాత్రలో వచ్చిన మహిళల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు.

పాదయాత్ర బృందానికి స్వాగతం పలికిన గ్రామీణులు
మంగళ హారతులు ఇచ్చి బొట్టు పెట్టిన స్వాగతం పలికిన మహిళలు

రామన్నపేట మండల సమగ్ర అభివృద్ధి కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా చైతన్య పాదయాత్రకు గ్రామీణ ప్రజలు మహిళలు మంగళ హారతులు ఇస్తూ డప్పు వాయిద్యాల



మధ్య స్వాగతం పలికారు. మంగళవారం పాదయాత్ర మూడవరోజుకు చేరింది.మండలంలోని సూరారం, బాచుప్పల, పల్లివాడ, మునిపంపుల గ్రామాలలో కొనసాగింది. కంకర రాళ్లపై, ఎగుడుదిగుడు రోడ్లులలో బండరాళ్లపై పాదయాత్ర బృందం నడుస్తూ ప్రజాసమస్యలను తెలుసుకుంటూ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకుసాగుతున్నారు.

నేడు మండలంలో సీపీఐ(ఎం) ప్రజా చైతన్య పాదయాత్ర

రామన్నపేట మండల సమగ్రాభివృద్ధి - ప్రజా సమస్యల పరిష్కారానికై సీపీఐ(ఎం) ప్రజా చైతన్య పాదయాత్ర నాలుగవ రోజు బుధవారం మండలంలోని మునిపంపుల గ్రామం నుండి ఉదయం 8 గంటలకు ప్రారంభమై 9 గంటలకు దుబ్బాక, 10.30 గంటలకు కొత్తగూడెం, మధ్యాహ్నం 12 గంటలకు లక్ష్మాపురం, సాయంత్రం 6 గంటలకు శోభనాద్రిపురం, రాత్రి 7:30కు నిర్నెముల గ్రామం చేరుకొని బస చేయనున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం...

28న కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవ తెలంగాణ -క్లాక్ టవర్

ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఈ నెల 28న జిల్లా కలెక్టరేట్ ఎదుట జరుగు ధర్నా లో పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. మంగళవారం సుందరయ్య భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలో ఈనెల ఒకటి నుండి పది వరకు పలు బృందాలుగా పట్టణ వ్యాప్తంగా వివిధ ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించామన్నారు. ఈ సర్వేలో వచ్చిన ప్రధాన సమస్యలు పట్టణ అభివృద్ధి ప్రణాళికా ప్రకారం జరగకుండా ప్రజాప్రతినిధుల ఇష్టారాజ్యంగా అభివృద్ధి జరిగిన ప్రాంతాలపై మరింత నిధులు కేటాయించడం విలీన శివారు ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించకుండా అభివృద్ధికి దూరంగా వేయడం జరిగిందని అన్నారు. విలీన ప్రాంతాల్లో వార్డు కార్యాలయానికి వెళ్లడం కూడా రోడ్లు లేని దుస్థితి ఉందన్నారు. పానగల్లు పెద్ద బండ విలీన ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని ప్రస్తుతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలలో పడిన గుంతలు వెంటనే పూడ్చి సిసి రోడ్లు నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు .కతాల గూడెం పానగల్లు పెద్ద బండ చర్లపల్లి ఎస్టి కాలనీ శేషమ్మ గూడెం తదితర శ్మశాన వాటికల లో మౌలిక వసతులు కల్పించకుండా వదిలి వేయడంతో ఆక్రమణలకు గురవుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణ కేంద్రాల్లో పేదలకు ఉపాధి హామీ చట్టాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, గాదె నరసింహ, భూతం అరుణ, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు కనీస వేతనమివ్వాలి



నవతెలంగాణ -నాంపల్లి

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న పంచాయతీ కార్మికులు వారి న్యాయమైన డిమాండ్లు, సమస్యల పరిష్కారం కోసం మంగళవారం హైదరాబాదులోని ఇందిరా పార్క్ ముందు మహాధర్నా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీపీ కార్మికులకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన అన్నారు. కార్మికులకు ప్రమాదకరంగా ఉన్న మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీపీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పల్లెటి హరికృష్ణ, కార్యదర్శి ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు వెంకటయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు నాంపల్లి నరేష్, వెంకటయ్య, గణేష్, రవి, కాశయ్య, జిమ్మిలాల్, తేజ, రాములమ్మ, సులోచన, చంద్రమ్మ, సైదులు, ఎల్లయ్య రాజు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-పెద్దవూర

విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి ఆయా తరగతులలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.



మంగళవారం మండల కేంద్రం లోని వండర్ కిడ్స్ పాఠశాల లో ఘనంగా స్వపరి పాలన దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలుతో పాటు 20 మంది విద్యా ర్థులు ఉపాధ్యాయులుగా, జిల్లా అధికారుల పాత్రను నిర్వర్తించారు. డిఈఓ గా,పీఈటీలుగా,ఉపాధ్యాయులుగా,అటెండర్ గా విద్యా ర్థులు వ్యవహరించిన తీరు ఆకట్టుకుంది.అనంతరంఉత్తమ ప్రతిభ కనపర్చిన వారికీ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాలప్రిన్సిపాల్ ఎస్కే మౌలాలి వైస్ ప్రిన్సిపాల్ అశోక్,ఉపాధ్యాయులు తేజ,శుభాషిణి, రమ, ప్రశాంత్,పావని, అక్బర్, బాలాజీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారుల పాలనలో కుంటుపడిన గ్రామాలభివృద్ధి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంట బడిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అన్నారు.మంగళవారం చిన్న కొండూరు కుంట్లగూడెం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్ధ్యం పడకేసిందని,వీధిలైట్లు పరిశుభ్రత లేక కుక్కలు కోతులు బెడదతో పాటు ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ప్రత్యేక అధికారుల పాలనలో పట్టించుకున్న పాపాన పోలేదని అదేవిధంగా కుంట్ల గూడెం గ్రామంలో ప్రైమరీ స్కూల్ పక్కన స్కూలు పిల్లలకు ఇబ్బందికరంగా స్కూలు పక్కనే ఉన్న ట్రాన్స్ పరం సమస్యను తక్షణమే తీసివేయాలన్నారు.గ్రామ కార్యదర్శి వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.అదేవిధంగా గ్రామంలో పెండింగ్‌లో ఉన్న కుంట్లగూడెం నుంచి ఈదుల వాగు వరకు గత ప్రభుత్వాలు మంజూరు చేసిన డ్రయినేజీని నిర్మించాలన్నారు.పిలాయిపల్లి కాలువ నుంచి పిల్ల కాలువలకు ు నీళ్లు వదిలి కుంటలు, చెరువులు నింపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలకార్యదర్శి గంగాదేవి సైదులు, నాయకులు యాట బాలరాజు, శాఖ కార్యదర్శి కంచర్ల చిన్నరాజు,గువ్వల చంద్రయ్య, కంచర్ల సావుకారి, రాజు, గువ్వల నరసింహ ,మలబోయిన కృష్ణ,డీవైఎఫ్ఐ నాయకులు జంగిలి సాయి,గంగాదేవి రాజు, కంచర్ల శంకర్, కంచర్ల వెంకటేశం, గంగాదేవి లింగస్వామి, శ్రీపతి వినయ్, కంచర్ల నందకిషోర్, గువ్వల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ-వేములపల్లి



రబీలో రైతులకు మద్దతు ధర కల్పించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీమండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం ఇదే ధాన్యానికి 28 వందల నుంచి 3000 రూపాయలు ధర ఉండగా ప్రస్తుతం 2200 నుంచి 2300 వరకు దాన్ని కొనుగోలు చేస్తున్నారాన్నరు. మిల్లర్లు సిండికేట్ గా మారి బ్రోకర్లతో కుమ్మక్కై రైతులను దోచుకుంటున్నారని, క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించకపోవడం వల్ల మిల్లర్లదే ఇష్టారాజ్యం అవుతుందన్నారు. అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటించి తక్కువ ధరకు కొనుగోలు చేసే మిల్లర్లపై చర్య తీసుకోవాలన్నారు. ఇంత జరుగుతున్న పాలకవర్గం మిల్లర్ల వైపు కన్నెత్తి చూపకపోవడం లో అంతర్యం ఏంటని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రీమిడాల పరశురాములు, రొండి శ్రీనివాస్, పాల్వాయి రామ్ రెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన, శ్రీకర్ కోటిరేఖ వెంకన్న, చల్లబట్ల ప్రణీత రెడ్డి, వడ్డగాని సైదులు ,పుట్టల సైదులు, అని రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మద్దిరాల సత్యనారాయణ రెడ్డి, మల్లికార్జునరావు, నరసింహారావు, బంటు ఎల్లయ్య, వల్లమల్ల ఎల్లయ్య, పెంటమల్ల సుకన్య, శీలం పద్మ ,అనిరెడ్డి మాధవి, కోడి రెక్క రాధిక ,చారి పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా రామిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్ నగర్



బార్ అసోసియేషన్ హుజూర్నగర్ అధ్యక్షునిగా మరోమారు సాముల రాంరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు హుజూర్నగర్ బార్ అసోసియేషన్ హాల్లో మంగళవారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. సోమవారం హుజూర్నగర్ బార్ అసోసియేషన్ కి చెందిన 60 మంది సభ్యులు సాముల రామిరెడ్డి గారిని 2025-26 సంవత్సరం గాను అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని కోరుతూ లిఖితపూర్వకంగా సంతకాలు చేసిన ప్రతులను ప్రస్తుత బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జక్కుల నాగేశ్వరరావుకు అందించారు. మంగళవారం హుజూర్నగర్ బార్ అసోసియేషన్ కమిటీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ప్రస్తుత కమిటీ 15 మంది సభ్యులుగాను 10 మంది సభ్యులు హాజరై సాముల రామిరెడ్డి గారిని ఏకగ్రీవ అధ్యక్ష ఎన్నికకు మద్దతు తెలిపారు. సభ్యుల అభిప్రాయాన్ని సేకరించి మినిట్స్‌లో నమోదు చేశారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ జక్కుల నాగేశ్వరరావు, సాంస్కృతిక మరియు క్రీడ కార్యదర్శులు గొల్లగోపు నవీన్, వెంకటేష్ నాయక్ కోశాధికారి బానోత్ సురేష్ నాయక్, ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు కమతం నాగార్జున, ఉదార యాదగిరి, గోట్టే ప్రశాంత్ యాదవ్, రామినేని వెంకటేష్, దిరావత్ నాగేందర్, తండు హరికృష్ణ పాల్గొన్నారు.

న్యాయవాది హత్యని ఖండిస్తూ విధుల బహిష్కరణ

నవతెలంగాణ-హుజూర్ నగర్

హైదరాబాదులో న్యాయవాది ఇజ్రాయిల్ దారుణ హత్యను ఖండిస్తూ మంగళవారం హుజూర్నగర్ కోర్టులోని న్యాయవాదులు విధులను బహిష్కరించి న్యాయస్థానం ఎదుట నిరసన తెలిపారు. న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందని, వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత అసెంబ్లీ సెషన్ లో న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అంతకుముందు బార్ అసోసియేషన్ తీర్మాన కాపీలను సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాం కుమార్ గారికి అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, శ్రీనివాసుల రవికుమార్,విజికే మూర్తి, చనగాని యాదగిరి, కొట్టు సురేష్,వట్టికూటి అంజయ్య,కమతం నాగార్జున,పాలేటి శ్రీనివాసరావు, వెంకటేష్ నాయక్, గోట్టే ప్రశాంత్ యాదవ్, చక్రాల వెంకటేశ్వర్లు, కుక్కడపు సైదులు, మీసాల అంజయ్య, పిడమర్తి చంద్రయ్య, వెంకయ్య, వెంకట్ రెడ్డి, అడవి రాముడు,మోహన్,నాగ భాష,రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలుచేయాలనిసిపిఎంపార్టీమండలకార్యదర్శి వేముల భిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పోరుబా ట కార్యక్రమంలో భాగంగా మండలంలోని పల్లెర్ల గ్రామంలో ఐకెపి సెంటర్ లో రాశులుగా ఉన్న వరిధాన్యాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ.రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో, మధ్య దళారులకు తక్కువ ధరలకు వరి ధాన్యాన్ని అముకొని పెద్ద ఎత్తున రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఐకేపీ సెంటర్, సహకార బ్యాంక్ ద్వారా ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేల పంట నష్టపరిహారం చెల్లించాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంటిపెంటి గోపాల్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి గుణబోయిన స్వామి, రైతుసంఘం నాయకులు నాయిని రాంరెడ్డి, నాయినికృష్ణారెడ్డి, సంగాపాకస్వామి, నాయినియాదిరెడ్డి, నవ్యశ్రీ, సంధ్య,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

నవ తెలంగాణ-కోదాడ టౌన్

కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని మరొకసారి రుజువైందని కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఈదుల కృష్ణయ్య యాదవ్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని వారి నివాసంలో బీసీ సంఘం నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బీసీ బిల్లు ఆమోదించడం హర్షనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికి బీసీ సంఘాల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పెరిక సంఘం రాష్ట్ర నాయకులు రామినేని శ్రీనివాసరావు, ముదిరాజ్ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాసు ముదిరాజ్, గౌడ సంఘం నాయకులు మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్, యాదవ సంఘం నాయకులు చిమాట శ్రీనివాస్, దళిత సంఘం నాయకులు మంద వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'డాక్టర్ రామకృష్ణారెడ్డి మృతి తీరని లోటు'

నవతెలంగాణ-కోదాడ టౌన్

పేదల వైద్యుడిగా పేరొందిన డాక్టర్ రామకృష్ణారెడ్డి మృతి కోదాడ ప్రజలకు తీరని లోటు అని పబ్లిక్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పట్టాభి రెడ్డి, బొల్లు రాంబాబులు అన్నారు. మంగళవారం పబ్లిక్ క్లబ్ శాశ్వత సభ్యుడు, ప్రముఖ వైద్యులు డాక్టర్ రామకృష్ణారెడ్డి ఇటీవల మృతి చెందడంతో పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన చిత్రపటానికి క్లబ్ సభ్యులు, కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పట్టాభి రెడ్డి, బొల్లు రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ వేనేపల్లి సత్యనారాయణ, క్లబ్ ఈసీ మెంబర్ కారు మంచి సత్యనారాయణ, వారి కుమారుడు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

శబ్ద కాలుష్యాన్ని నివారించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణకేంద్రంలో శబ్ద కాలుష్యాన్ని నివారించాలని కూడళ్ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని ఎల్లమ్మ గుడి వద్ద ఇరువైపులా భారీ కేడ్లు నిర్మించాలని కోరుతూ సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డీసీపీ ఆకాంక్ష యాదవుకు మంగళవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి ఎల్లమ్మ గుడి వద్ద ఇటీవల స్వర్ణగిరి దేవాలయం ఏర్పడడంతో ఇరువైపులా ట్రాఫిక్ పెరిగిందని తెలిపారు ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా భారీకేట్లు నిర్మించినట్లు చేయాలన్నారు జిల్లాలోని ప్రధాన కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేశారని, అవి పని చేయడం లేదని వెంటనే ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు. పట్టణంలో వాహనాలు ఇతర కంపెనీలు వల్ల శబ్ద కాలుష్యం పెరిగిందని వెంటనే అరికట్టాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ జిల్లా నాయకులు ఏశాల అశోక్,పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్,జిల్లా కౌన్సిల్ సభ్యులు వస్తువుల అభిలాష్, కార్యవర్గ సభ్యులు దాసరి లక్ష్మయ్య, చింతల పెంటయ్య, బద్దం వెంకటరెడ్డి ఉన్నారు.

బీజేపీ శాసనసభ లీడర్‌ను కలిసిన ట్రిబుల్ ఆర్ బాధితులు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

హైదరాబాదులో బీజేపీ శాసనసభ ఫ్లోర్‌లీడర్ ఆలేటి మహేశ్వర్‌రెడ్డిని మంగళవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రిబుల్ ఆర్ బాధిత రైతులు కలిశారు.ట్రిబుల్‌ఆర్ నార్త్ సైడ్ అలైన్మెంట్‌ను ఓఆర్ఆర్ నుండి నుండి 28 కిలోమీటర్లు బదులుగా 40 కిలోమీటర్లు తీసుకోవాలని,28 కిలోమీటర్ తీసుకోవడం వలన మున్సిపాలిటీలు హెచ్ఎండి లేఔట్లు విడిపోతున్నాయని,ఎలాంటి నిరసనలేని దక్షిణ ప్రాంతంలో కాంగ్రెస్ నాయకుల రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్‌ను ఓఆర్ఆర్ నుండి 45-50 కిలోమీటర్లకి మార్చుకుంటున్నారని, 20శాతం కూడా భూ సేకరణ చేయకుండానే 94శాతం భూ సేకరణ అయిందని కేంద్రానికి తప్పుడు సమాచారం ఇచ్చి టెండర్లను పిలిచారని వివరించారు. 28 కిలోమీటర్లకు బదులుగా 40 కిలోమీటర్లకు అలైన్మెంట్ చేయాలని, తప్పుడు టెండర్లను విరమించుకోవాలని అసెంబ్లీలో చర్చ జరపాలని వినతిపత్రం అందజేశారు.స్పందించిన ఆలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఈవిషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో భూ నిర్వాసిత ఐక్యవేదిక కన్వీనర్ చింతల దామోదర్‌రెడ్డి, భూ నిర్వాసితులు దబ్బేటి రాములుగౌడ్, జాల వెంకటేష్‌యాదవ్, బోరం ప్రకాశ్ రెడ్డి, సందగల మల్లేష్‌గౌడ్,బొమ్మిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, నాగెల్లి దశరథగౌడ్, ఏసిరెడ్డి దామోదర్‌రెడ్డి, చింతల సంజీవరెడ్డి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలంలోని పులిగిల్ల మధిర గోలిగూడెంకు చెందిన పిన్నింటి మల్లారెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై మంగళవారం మృతిచెండడంతో వారి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు నక్కల మాధవరెడ్డి సౌజన్యంతో రూ.10 వేలు, బుగ్గ మనోజ్ కుమార్ రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కంచి రాములు, కొంతం వెంకట్‌రెడ్డి, పైళ్ల నర్సిరెడ్డి, పల్సం భాస్కర్, వాకిటి సంజీవరెడ్డి, జక్కడి చంద్రారెడ్డి, కొమ్మిడి వెంకట్ రెడ్డి, బుగ్గ పరంధామ, పర్వతం రాజు, బుగ్గ శ్రీనివాస్, పల్లెర్ల స్వామి, మెరుగు కృష్ణ, బుగ్గ నాగరాజు, కళ్లెం జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణగిరిలో గిరిప్రదక్షిణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్యక్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని మంగళవారం జు ఉదయం ఆలయ ప్రధానద్వారం అనంతరం స్వామివారి పాదాల వద్ద ఆలయ అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి శ్రవణా నక్షత్రం సందర్భంగా సుమారు 350 మంది భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నామాలను పటిస్తూ గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక క్యూలైన్‌ల ద్వారా భక్తులకు దర్శనభాగ్యాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు, చైర్మెన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణల ఆదేశాల మేరకు ఆలయ సిబ్బంది కల్పించారు.మంచినీటి సదుపాయాలు మజ్జిగ వంటివి పంపిణీ చేశారు. ఎండల దృశ భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లను ఏర్పాటు చేసినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మాకర్త మానేపల్లి రామారావు తెలిపారు. భక్తుల దర్శనం అనంతరం స్వామి వారి ఏకాదశి సందర్భంగా లడ్డూ ప్రసాదం పంపిణీ చేశారు.

మహనీయుల విగ్రహాల చుట్టూ మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ-భువనగిరి

మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు మహానీయుల విగ్రహాల చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి మరమ్మతులను చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ రామలింగంను మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ కోరారు. మంగళవారం భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో మాజీ కౌన్సిలర్లు, దళిత బహుజన సంఘాల నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలతో ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్‌రామ్ జయంతి తో పాటు 14న డాక్టర్ బీఅర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో మాజీ కౌన్సిలర్ ఈరపాక నరసింహ, సిరిపంగ శివలింగం, ఇటికల దేవేందర్ మాదిగ, డాకురి ప్రకాష్, నాగారం శంకర్ ఉన్నారు.

వర్ధంతి కార్యక్రమానికి అభిమానులు తరలిరావాలి

భువనగిరికలెక్టరేట్: బీఆర్ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యులు కొనపురి సాంబశివుడు 14వ వర్ధంతి సందర్భంగా వలిగొండ మండలంలోని దాసిరెడ్డిగూడెంలో ఆయన స్తూపం వద్ద వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు, అభిమానులు పెద్దఎత్తున తరలిరావాలని నారి మల్లేష్ కురుమ మంగళవారం కోరారు. బుధవారం ఉదయం 9 గంటలకు నిర్వహించే వర్ధంతి వేడుకలకు అందరూ హాజరుకావాలని కోరారు.

వాటర్ అనాలసిస్ లాబరేటరీ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అందని వేతనాలు

నవతెలంగాణ-ఆలేరుటౌను



ఆలేరు డివిజన్ కేంద్రంలో వాటర్ అనాలసిస్, లాబరేటరీలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తొమ్మిది నెలల నుండి వేతనాలు అందక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రెండు నెలలు, మూడు నెలలు వేతనాలు రాకపోతేనే ఎంత ఇబ్బంది ఉంటుందో చెప్పలేని పరిస్థితి. ఏకంగా తొమ్మిది నెలల నుండి వేతనాలు రావడంలేదని ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగం మానేద్దామంటే మానేయలేని పరిస్థితి వారిది. దాదాపు పదేండ్ల నుండి వాటర్ అనాలసిస్ లాబరేటరీని నమ్ముకొని ఉద్యోగం చేస్తున్నారు.వేతనాల గురించి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను అడగలేరు. ఎవర్ని అడగాలో తెలియని పరిస్థితి వారిది.వేతనాల వచ్చినప్పుడే తీసుకునే స్థితి. మండలంలోని వివిధ గ్రామాల నుండి ఆలేరు లోని కార్యాలయానికి రావాలంటే రోజు రాను పోను చార్జీలు, ఇండ్లు గడవడానికి అప్పులు చేస్తూ మరి ఉద్యోగం చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. పిల్లల చదువులు, ఇతర ఖర్చులకు అప్పులు చేయాల్సి వస్తుందని, అప్పులు పెరిగాయని, తీసుకున్న కాడ తిరిగి ఇవ్వకపోవడంతో, కొత్త అప్పులు ఇచ్చే వారే లేరని తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.గత శాసనసభ సమావేశాలలో తమ సమస్యను ప్రస్తావించాలని కోరుతూ విన్నవించినప్పటికీ సమస్య తీరలేదని వాపోతున్నారు.ఈ శాసనసభ సమావేశాల్లో నైనా తమ సమస్యలు పరిష్కరించాలని, వేతనాలు ఎప్పటికప్పుడు అందేలా చూడాలని శాసనసభ్యులు బీర్ల ఐలయ్యను విజ్ఞప్తి చేస్తున్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలం పరిధిలోని చిన్నపడిశాలకు గ్రామానికి చెందిన అంబటి సైదులు అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. ఆయనతో పాటు చదువుకున్న 2004 బ్యాచ్ స్నేహితులు రూ.75వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలోపూజారి గణేష్, పోలోజు సత్యనారాయణ, శాఖాపురం రమాదేవి, అంబటి ఆంజనేయులు, అంబటి రమేష్, మునుకుంట్ల నీలకంఠం పాల్గొన్నారు.

వృద్ధులకు చట్టాలపై అవగాహన కలిగించాలి

నవతెలంగాణ-భువనగిరి

వయోవృద్ధులకు చట్టాలపై అవగాహన కలిగించాలని ప్రభుత్వ పాఠశాల ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. మంగళవారం ప్రభుత్వ పాఠశాల ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ తాత్కాలిక అధ్యక్షునిగా పి.పూర్ణచందర్‌రాజును నియమించారు.ఈ సందర్భంగా పూర్ణచందర్‌రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి యెర్రగుంట వెంకటేశం మాట్లాడుతూ వయోవృద్ధులకు అవగాహనా సదస్సులు నిర్వహించేందుకు మండల యూనిట్ నాయకులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యక్షులు సాధినేనిదశరథ, జిల్లా కోశాధికారి దర్గాయినర్సింగరావు,జిల్లా పరిశీలకులు కె. మోహన్‌రావు, పి.సత్య నారాయణ, జిల్లా యూనిట్ సంయుక్త కార్యదర్శి బి. భిక్షపతిరెడ్డి, ఎండి.అహ్మద్‌అలీ, పి.రాములు, అడ్డ గూడూరు నుండి కె.రాము, భువనగిరి నుండి వై.విఠల్, పి. సత్యనారా యణరెడ్డి, కరిపె నర్సింగ్‌రావు, ఆలేరు నుండి బొమ్మకంటి లక్ష్మీనారాయణ, మోటకొండూరు నుండి ఎ.ఎల్లారెడ్డి, పోచంపల్లి నుండి రామాంజనేయులుగౌడ్, మోత్కూరు నుండి అవిలి మల్లు మోహనాచారి, రాజపేట రామ చంద్రారెడ్డి హాజరయ్యారు.

సొంత బోర్లను గ్రామపంచాయతీకి అప్పగింత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి ఏర్పడడంతో ఆ గ్రామానికి చెందిన మేడ బోయిన మైసయ్య, తంగేళ్లపల్లిరాజులు తాత్కాలికంగా బోరును గ్రామపంచాయతీకి మంగళవారం అప్పగించారు. తాత్కాలికంగా గ్రామపంచాయతీకి బోరును అప్పగించడంతో ఆ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు జమ్మని ఇస్తారి, యువకుడు బొబ్బిలి జగత్ యాదవ్, సీపీఐ(ఎం) నాయకులు, మాజీ ఉపసర్పంచ్ పాండాల మైసయ్యగౌడ్ వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాండాల మైసయ్య, సోమారం శేఖర్, సిలువేరు శ్రీనివాస్, షేక్ గోరెమియా, రమేశ్ పాల్గొన్నారు.

'ఎంపీడీవో, కార్యదర్శి కుమ్మక్కై డబ్బులు డ్రా చేశారు'

నవతెలంగాణ-రాజపేట

ఎంపీడీవో నాగవేణి, గ్రామపంచాయతీ కార్యదర్శి పవన్‌లు కుమ్మక్కై తనకు రావాల్సిన 10 లక్షల రూపాయల బకాయి డబ్బులను కాజేశారని రఘునాథపురం తాజా మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో బృహత్ పల్లె ప్రకృతివనం (ఉపాధి హామీ చట్టంలో లో ఏర్పాటు చేయుటకు ఖర్చుపెట్టిన డబ్బులు ఎంబీల రికార్డ్ ప్రకారం బ్యాంకులో జమ కాగా తనకు డబ్బులు ఇవ్వకుండా గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ అయిన ఎంపీడీఓ నాగవేణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి పవన్ వీరిద్దరూ కుమ్మక్కై బ్యాంకు నుండి సుమారు రూ.10 లక్షల రూపాయలు డబ్బులు డ్రా చేసుకున్నారన్నారు. ఈ విషయంపై గ్రీవెన్స్ డే రోజు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ విషయంపై కలెక్టర్ విచారణ అధికారిగా డీపీఓను నియమించగా విచారణ జరుపుటకు ఈనెల 26వ తేదీ రఘునాథపురం గ్రామపంచాయతీ వద్దకు వచ్చి విచారణ చేపడతానని చెప్పిన డీపీఓ సమాచారం తెలపకుండా ఒకరోజు ముందుగానే విచారణ అధికారి గ్రామపంచాయతీ వద్దకు వచ్చి తనకి ఎంపీఓతో ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు.అప్పటికే తాను ఆస్పత్రికి వెళ్లినందున విచారణకు హాజరు కాలేదని తెలియపరిచినట్లు, గ్రామపంచాయతీ కార్యాలయం ముందు అఖిలపక్ష నాయకులు, గ్రామపెద్దలు గ్రామ ప్రజలు ఎంబీ రికార్డుల ప్రకారం తనకు రావాల్సిన డబ్బులను ఇవ్వాలని, లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాకు దిగుతానని హెచ్చరించారు.అవసరమైతే నిరాహార దీక్ష చేస్తామని తెలిపారు.అవినీతికి పాల్పడిన ఎంపీడీఓ, కార్యదర్శిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

వెల్లంకి పశు వైద్యశాలలో వసతులు నిల్

- ఇబ్బంది పడుతున్న మహిళా వైద్యులు, సిబ్బంది

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని వెల్లంకి గ్రామీణ పశు వైద్యశాలలో కనీస సదుపాయాలు, సౌకర్యాలు లేక పాడి రైతులు, మహిళా వైద్యులు, సిబ్బంది సైతం ఇబ్బంది పడుతున్నారని తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం నాయకులు, మాజీ కార్యనిర్వహణ కార్యదర్శి నకిరేకంటి గణేష్ తెలిపారు. మంగళవారం వెల్లంకి గ్రామీణ పశు వైద్యశాలను ఆ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పశు వైద్యశాలలో వాష్‌రూమ్ లేక డాక్టర్, సిబ్బంది చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి సౌకర్యాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హాస్పిటల్లో కరెంట్ కూడా లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల తెలుగు యువత నాయకులు పోచబోయిన మల్లేష్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కుర్మా మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

28న చలో ఢిల్లీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-భువనగిరి

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణ కోసం ఈ నెల 28వ తేదీన ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరిలో ఆసంఘం జిల్లా కమిటీ సమావేశం దాసరి లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు ఈరోజు సమస్యల నిలయముగా మారిందని విమర్శించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్య క్షులు బోలగాని సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, సహాయ కార్యదర్శి బీరకాయల మల్లేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, నాయకులు చేరాల లింగయ్య, కొల్లూరి మల్లేష్ పాల్గొన్నారు.

సంత వేలంపాట

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని వాయిల్లపల్లి గ్రామంలో శనివారం నిర్వహించే ఆవులు, మేకలు, కూరగాయలు,చిరు దుకాణాల సంత (అంగడి)వేలంపాట మార్చ్27 న ఉదయం 10.30 గంటలకు మండల పంచాయతీ అధికారి కే.నరసింహారావు, ప్రత్యేక అధికారి శ్రీనాథ్‌రెడ్డి, అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి బోయినవెంకటేష్ మంగళవారం తెలిపారు.వేలం పాటలో పాల్గొనేవారు రూ.10,000 డిపాజిట్ గ్రామపంచాయతీలో చెల్లించి రశీదు తీసుకోవాలని సూచించారు.డిపాజిట్ చెల్లించిన వారిని మాత్రమే వేలంపాటలో అనుమతించడం జరుగుతుందన్నారు. డిపాజిట్ చెల్లించాల్సిన వారు ఫోన్ నెం: 9049746715 సంప్రదించాల్సిందిగా కోరారు.

సాయుధ దళాల తయారీ శిక్షణ మహిళా డిగ్రీ కళాశాలను జిల్లాకు తరలించాలి

మూడు సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాలలో ఒకే దగ్గరకు చేర్చుతారా?

విద్యార్థినులు ఇబ్బందులు పట్టించుకోని పాలకులు అధికారులు

విద్యార్థినుల భవిష్యత్తుపై తల్లిదండ్రుల ఆందోళన

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో తెలంగాణ సాంఘిక సంక్షేమ కళాశాలను 2018లో సాంఘిక సంక్షేమ ఆర్మడ్ ఫోర్స్ ప్రిపరేటరీ (సాయుధ దళాల తయారీ శిక్షణ) మహిళా డిగ్రీ కళాశాలగా రూపొందించారు. రాష్ట్రంలోనే ఏకైక కళాశాలగా అత్యంత అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఆ కళాశాలను బీబీనగర్ గతంలోని మేధా ఇంజనీరింగ్ కళాశాల అద్దె భవనంలోకి మార్చారు. 2019లో ఆర్మీ శిక్షణ పరికరాలను కళాశాల ఆవరణలో బిగించి అకాడమిక్ విద్యతో పాటు ఆర్మీ శిక్షణ ప్రారంభించారు.ఆర్మీ శిక్షణకు ప్రత్యేకమైన మేజర్‌ను ఉషారాణి నియమించారు.ఆర్మీ సంబంధిత పోటీ పరీక్షలకు, యూపీఎస్సీ పరీక్షలలో రాణించే విధంగా విద్యార్థులకు అవుట్‌సోర్సింగ్ సిబ్బందితో కూడా శిక్షణా తరగతులు కొనసాగించారు.శిక్షణ పొందుతున్న విద్యార్థులు యాదాద్రి భువనగిరి జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజు వారు చేసే పరేడ్ విన్యాసాలను చూసి అక్కడికి వచ్చే ప్రజలను మంత్రముగ్ధులయ్యేవారు. వీరు చదువు లో రాణించడం శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, సాయుధ విన్యాసాలను, ఇతర పోటీ పరీక్షల్లో రాణించడం చూసి ఈ కళాశాలలో చదివించాలని రాష్ట్ర నలుమూలల నుండి తల్లిదండ్రులు ఎన్నో వ్యయ, ప్రయాసలు పడి ఈ కళాశాలలో తమ పిల్లలను చేర్పించడానికి ఆసక్తి చూపారు. ఆ సంస్థలో చేరిన విద్యార్థులు ఎన్నో ఆశలు పెట్టుకుని కళాశాలలో చేరితే అధికారులు అలసత్వం నిర్లక్ష్యంతో ఘట్కేసర్‌కు తరలించారు. అక్కడ సరైన సౌకర్యాలు లేవని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు ప్రత్యేకమైన పౌష్టికాహారం అధికంగా లభించే భోజన వసతులు నాటి ప్రభుత్వం కల్పించేది. ఘట్కేసర్‌కు తరలించిన తర్వాత అందరి భోజనం అందిస్తున్నారు.దీంతో విద్యార్థులకు ఆహారం సరైన పోషక విలువలు లేకపోవడంతో అనారోగ్య పాలవుతున్నారు.వారికి శిక్షణ ఇవ్వడం లేదు. తమంతాట తాము శిక్షణ సీనియర్లతో కలిసి చేద్దామన్న సరిగా చేయలేకపోతున్నారు.





కళాశాలలో కుదింపు చేస్తారా?

రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత విద్యా వ్యవస్థలో ఎన్నో మార్పులు వస్తాయని ఆశించారు కానీ ఆ ఆశలన్నీ అడియాసలు అవుతున్నాయి. 'ఉన్న నాలుకకు మందు వేస్తే కొండనాలిక ఊడినట్లు'సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ కళాశాలలో ఎంతో అభివృద్ధి చెందుతాయని భావించిన విద్యార్థులకు తల్లిదండ్రులకు బీబీనగర్ సాంఘిక కళాశాలను తరలించడంతో ఆత్మస్థైర్యాన్ని కోల్పోతున్నారు.సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలను మూడింటిని ఒకే చోటుకు తీసుకొచ్చి కుదింపు చేయాలనే నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం చర్చ జరుపుతున్నట్లు సమాచారం.అందులో భాగంగానే బీబీనగర్‌లో ఉన్న కళాశాలను ఘట్కేసర్లకు తరలించినట్లు ఆరోపణలు ఉన్నాయి. మూడు కళాశాలలను ఒకే చోటుకు చేర్చి యూనివర్సిటీ లాగా మార్చుదామని ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు చర్చ జరుగుతుంది. మరోవైపు సరైన వసతులు ఉన్న అద్దె భవనాలు దొరకడం లేదని ప్రచారం కొనసాగుతుంది ఈ రెండింటిలో ఏది నిజమో, ఏది అబద్ధమో అధికారులు పాలకులు తెలపాలి.

ఇతర అవకాశాలను వదులుకున్న విద్యార్థులు

విద్యార్థులకు ఇతర విద్యాసంస్థలలో ఉచిత అవకాశాలు వచ్చిన దేశం మీద ఉన్న గౌరవం, ఇతర పోటీ పరీక్షల్లో రాణిస్తామన్న తలంపుతో బీబీనగర్‌లోని సాంఘిక సంక్షేమ ఆర్మడ్ ఫోర్స్ ప్రీపరేటరీ డిగ్రీ మహిళా కళాశాలలో పోటీపడి చేరారు. వారు పెట్టే పరీక్షలలో రాణించడానికి ఇంటర్మీడియట్ ఉండే శిక్షణ తీసుకున్నారు. బీబీనగర్ కళాశాలలో ఆర్మీ శిక్షణలో భాగంగా ఎన్‌సీసీ, ఎన్సీఏలో విద్యార్థినులు వారి ప్రతిభ కనబరిచి బీ,సీ సర్టిఫికెట్లు పొందిన వారు ఉన్నారు. అలాంటి శిక్షణ పొందిన చాలామంది వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో, మిలట్రీ, నేవీలలో ఉద్యోగాలు పొందారు. కళాశాల తరలిపోవడానికి సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల బాధ్యత చూసే అధికారులపై ఉంటుంది కానీ ఈ నెపాన్ని కొందరు అధికారులు ప్రిన్సిపాల్‌పైకి నెట్టి వేస్తున్నట్లు సమాచారం. తల్లిదండ్రులకు సరైన అవగాహన లేక ఇటీవల ఘట్కేసర్ వద్ద వారు వందల సంఖ్యలో తరలివచ్చి నిరసన తెలిపారు. వారు కళాశాలను ఫిబ్రవరి 14 2025న పౌష్టికాహారం అందించాలని, యాదాద్రి భువనగిరి జిల్లాకు తరలించాలని నిరసన తెలిపారు.అందులో భాగంగా ప్రిన్సిపాల్ సమస్యలతో కూడిన వినతి పత్రం ప్రిన్సిపల్ నిరుపమకు అందించారు. సాంఘిక సంక్షేమ అధికారులు ప్రిన్సిపాల్‌ను బదిలీ చేశారు. ఆమె కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకొని ఆ బదిలీని నిలుపుదల చేసుకున్నరు. ఎన్ని జరిగిన సమస్య మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అనే చందంగా ఉంది.

పేరెంట్స్ కమిటీ ఆందోళన

ఎన్నో ఆశలు పెట్టుకొని ఈ ఆర్మీ కళాశాలలో విద్యార్థులను చేర్పిస్తే తమ పిల్లల భవిష్యత్తు ఇలా అయింది అని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఘట్కేసర్ క్యాంపస్‌లో ముందస్తుగా రెండు డిగ్రీ కళాశాలలు ఉన్నాయి ఈ కళాశాల పోయినంక మూడు డిగ్రీ కళాశాలలో ఒకే క్యాంపస్ లో ఉన్నాయి. అరకొర వసతులు ఆర్మీ శిక్షణ లేకపోవడం విద్యార్థుల ఆత్మస్థైర్యాన్ని కృంగదీస్తున్నాయి.సాంఘిక సంక్షేమ కార్యదర్శి డాక్టర్ అలుగువర్షిని ఆర్మీ కళాశాల కాకుండా సాధారణ డిగ్రీ కళాశాల గా కొన్ని కొనసాగిస్తామని చెప్పినట్లు విద్యార్థులు పేర్కొంటున్నారు. సాధారణ డిగ్రీ కళాశాల కోసం తమ అత్యంత ప్రతిభ కనబరచి పోటీ పరీక్షలతో పాటు ఆర్మీ శిక్షణకు అవసరమయ్యే శారీర దృఢత్వం ఉన్న మాకు సాధారణ చదువు వద్దని పేర్కొంటున్నారు.సాయుధ శిక్షణ, పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడానికి మెలుకువలు నేర్పిస్తారని ఈ కళాశాలలో చేరినట్లు తెలిపారు. చదువు మానేయడానికి సిద్ధపడుతున్నారు.దీంతో విద్యార్థులు తల్లిదండ్రుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొని ఉంటుంది తమ పిల్లలకు ఆర్మీ శిక్షణ నిమిత్తం, ఇతర ఉద్యోగ పరీక్షలలో రాణించడానికి శిక్షణ ఇవ్వడానికి, పౌష్టికాహారం ఇవ్వడానికి నెలకు రెండు కోట్లు వృధా అని మహిళలకు ఆర్మీ శిక్షణ అవసరమా అని అధికారులు స్పష్టంగా పేర్కొన్నట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.విద్యార్థులపై ఇలాంటి వివక్షత చూపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.

సమస్యను పరిష్కరించాలి

ఏ ఉద్దేశంతోటైతే తమ పిల్లలను ప్రభుత్వ సాంఘిక సంక్షేమ సాయుధ దళాల శిక్షణ కోసం ఇతర పోటీ పరీక్షల్లో రాణించడానికి నిష్ణాతులైన అధ్యాపకులు ఉంటారని ఇచ్చిన ప్రకటనలు చూసి సాంఘిక సంక్షేమ సాయుధ దళాల శిక్షణ మహిళా డిగ్రీ కళాశాల బీబీనగర్ ల తమ పిల్లల్ని చేర్పించామన్నారు. ఏ స్ఫూర్తితో అయితే కళాశాలలో ఏర్పాటు చేశారు ఆ స్ఫూర్తితో విద్యార్థులకు యధాతతముగా యాదాద్రి భువనగిరి జిల్లాలో కళాశాలలో ఏర్పాటు చేయాలన్నారు విద్యార్థులకు పౌష్టికాహారం అందించి శిక్షణ ఇప్పించాలన్నారు ఈ విషయంపై విద్యా కమిషనర్ ఆకునూరి మురళికి, ప్రిన్సిపాల్ సెక్రటరీ సోషల్ వెల్ఫేర్ అండ్ శ్రీధర్ కి, సెక్రటరీ అలుగు వర్షినికి భువనగిరి ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేశామన్నారు. అయినా సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు.

విద్యార్థులు భవిష్యత్తుతో చెలగాటమాడొద్దు
మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం గర్వపడే విధంగా ఉన్నతమైన ఆశయాలతో ఏర్పాటుచేసిన ప్రభుత్వ సాంఘిక సంక్షేమ సాయుధ దళాల తలారి శిక్షణ మహిళా డిగ్రీ కళాశాల లో చేరిన విద్యార్థునుల భవిష్యత్తుతో చెలగాటమాడవద్దు రాష్ట్రంలో మహిళలకు పెద్దపీట వేస్తామన్న ప్రభుత్వం ఆ హామీలను తుంగలో తొక్కడం బాధాకరం.వారిని ప్రోత్సహించి మరింత ఆధునికత చేర్పించాల్సింది పోయి విద్యార్థులను అయోమయానికి గురి చేయొద్దు.యాదాద్రి భువనగిరి జిల్లాలో కళాశాలను ఏర్పాటు చేసి గతంలో మాదిరిగా పౌష్టికాహారం అందించి, సాయిధ దళాల తయారీ శిక్షణ, ఇతర పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించే విధంగా శిక్షణ ఇప్పించాలి. ప్రభుత్వం స్పందించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతాం.

సమగ్ర వేతన ఒప్పందం కోసం కార్మికులు ముందుకు రావాలి



ఐఎన్‌టీయూసీ నాయకులు ప్రకాష్‌గౌడ్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

సమగ్రమైన వేతన ఒప్పందం కోసం కార్మికులు ముందుకు రావాలని ఐఎన్‌టీయూసీ నాయకులు ప్రకాష్‌గౌడ్ పిలుపునిచ్చారు.మంగళవారం, యాదగిరిగుట్ట మండలంలోని ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ లిమిటెడ్ కంపెనీలో మార్చి 29న జరగనున్న కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలలో హెచ్ఎంఎస్, ఐఎన్‌టీయూసీ, టీఎన్‌టీయూసీ కార్మిక సంఘాలు బలపరిచిన సీఐటీయూ ఉదయించే సూర్యుని గుర్తుపై కార్మిక వర్గం అధిక సంఖ్యలో ఓట్లు వేసి గెలిపించాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రీమియర్ ఎక్స్ ప్లోజీవ్స్ అధ్యక్షులు ప్రకాష్‌గౌడ్ కార్మికులకు పిలుపునిచ్చారు. కంపెనీ ఆవరణలో కార్మికులను కలిసి మాట్లాడుతూ గతంలో గుర్తింపు సంఘంగా ఐఎన్‌టీయూసీ మద్దతుతో ఎన్నికైన బీఎంఎస్ యాజమాన్యంతో జరిగిన వేతన ఒప్పందంలో యాజమాన్యం ఒప్పుకున్న డబ్బుల నుండి రాత్రికి రాత్రే రూ. 2లక్షలను తగ్గించి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేశారని గుర్తు చేశారు. కంపెనీలో గుర్తింపు సంఘంగా ఉన్న బీఎంఎస్ యాజమాన్యంతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్‌కేవీ సంఘాన్ని ఏర్పాటుచేసే సమయంలో మరణించిన కార్మిక కుటుంబాలకు ఉపాధి అవకాశాలు, వైద్య సేవల కోసం కృషి చేస్తామని చెప్పిన నేతలు వారు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కార్మికులకు అదనపు భారాన్ని పెంచారని విమర్శించారు.బీఆర్ఎస్‌కేవీ నాయకునిగా పనిచేస్తున్న వట్టిపల్లి వెంకటయ్య యూనియన్ అధ్యక్షులు గొంగిడి మహేందర్‌రెడ్డిని వేతన ఒప్పందంపై కలిసి చర్చించేందుకు వెళుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణిస్తే కనీసం వెంకటయ్యకు న్యాయం చేయలేదన్నారు.వెంకటయ్యకు న్యాయం కోసం ఆందోళన చేసిన కార్మికులపై అక్రమ కేసులు బనాయించిన ఘనత గొంగిడి మహేందర్‌రెడ్డికే దక్కుతుందన్నారు.మహేందర్‌రెడ్డికి కార్మిక చట్టాలపై అవగాహన లేకపోవడంతో కార్మికులకు ఎంతగానో ఉపయోగపడే పిఎఫ్ సీలింగ్, ఈడిఐఎల్, బోనస్ కోతలు పెట్టి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక వర్గానికి సమగ్రమైన వేతన ఒప్పందం చేసి, గత వేతన ఒప్పందాలలో కోల్పోయిన హక్కులను తిరిగి పునరుద్ధరించేందుకు రానున్న గుర్తింపు ఎన్నికలలో కార్మిక వర్గం సీఐటీయూ ఉదయించే సూర్యుని గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ గౌరవ అధ్యక్షులు సుడుగు జీవన్‌రెడ్డి, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి చెక్క ˆమేష్, హెచ్ఎంఎస్ నాయకులు కర్రె సత్యనారాయణ, ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి పాపకారి రాజిరెడ్డి, టీఎన్‌టీయూసీ నాయకులు రేగు బాలనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

హక్కుల కోసం పోరాడితే నిర్భందాలు

నవ తెలంగాణ-కోదాడ టౌన్

దేశంలో ప్రజలు తమ హక్కుల కోసం పోరాడుతున్నప్పుడు పాలకులు సహించలేక తమ ఇష్టారాజ్యంగా దాడులు చేస్తూ, కేసులు పెడుతూ అనేక రకాల నిర్బంధాలను ప్రయోగిస్తుదాని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ అన్నారు. స్థానిక లాల్ బంగ్లాలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో కార్మికులు, కర్షకులు సాధించుకున్న తమ హక్కులను రక్షించుకోవడం కోసం పోరాడుతున్న సమయంలో పంజాబ్లో ఆప్ ప్రభుత్వం కేంద్రానికి లొంగి ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా కూడా పంజాబ్ రైతులను జైల్లలో పెడుతున్నది, దానికి వ్యతిరేకంగా మార్చి 25వ, తారీఖు నాడు ఎస్కేయం దేశవ్యాప్తంగా ఆందోళన చేయవలసిందిగా పిలిపిస్తున్నది. అలాగే ఆపరేషన్ కాగార్ ను తక్షణమే రద్దు చేయాలి అంటూ ఏప్రిల్ 8న హైదరాబాదులో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నారు. ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అందరు కూడా దానిలో భాగస్వామ్యం కావలసిన కావలసిందిగా కోరుతున్నది. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, డివిజన్ నాయకులు ఉదయగిరి, కామల్ల నవీన్, కామల్ల శ్రీను, డి రవి పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలను కలిసిన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు వ్యవసాయ మార్కెట్ యార్డుకు అదనపు గోడౌను మంజూరుతో పాటు ఇతర అభివృద్ధి పనుల నిమిత్తం నిధులు మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్‌పర్సన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి మంగళవారం హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. అభివృద్ధికి నిధులు కోరుతూ వినతిపత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-చింతలపాలెం

మండల పరిధిలోని దొండపాడు గ్రామపంచాయతీలో చలివేంద్రాన్ని ప్రారంభించారని ఎంపిడిఓ భూపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి వచ్చే ప్రజలక కొరకు చలివేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సైదులు, మాజీ ఎంపీపీ కొత్తమ్మది వెంకట రెడ్డి, గ్రామ పెద్దలు గోపిరెడ్డి పుల్లారెడ్డి, నరాల వెంకట్ రెడ్డి, మధిర సత్యనారాయణ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

అన్నదాన కార్యక్రమం

నవ తెలంగాణ-చింతలపాలెం

శ్రీ జ్ఞానసాయి మందిరం 17వ వార్షికోత్సవ సందర్భముగా గుడిమల్కాపురం గ్రామంలో అన్నదాన కార్యక్రమం జరపడం జరిగిందని కాంగ్రెసు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంనకు సహకరించిన అంజనీ పోర్ట్ ల్యాండ్ సిమెంట్ లిమిటెడ్ సీనియర్ మేనేజర్ సూర్యబాబు రెడ్డి, సీనియర్ జీఎం పెద్ది రాజులను జ్ఞాన సాయి మందిరం ధర్మకర్తలు తమ్మినేని పెద్దిరెడ్డి, దాసరి ఆదినారాయణ సన్మానించారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, తదితరులు పాల్గోనడం జరిగింది